## సార్ ఈ రోడ్డు పరిశీలించండి...

**రంగంపేట,పెన్ పవర్,జూలై 31:** ఏడి బి రోడ్డు నుంచి చంద్రేడు వెళ్లే రోడ్డుపై మురికి నీటితో పాటు వర్షపు నీరు నిలబడడంతో గ్రామంలోకి వెళ్లే వాహనదారులు పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డుపై గోతులు లో నీరు నిలబడిపోవడంతో వాహనదారులు రోడ్డు కనపడక ఇబ్బంది పడుతున్నారు. దీనికి తోడు సమీపంలోని ఇళ్ల నుంచి వాడుకు నీరు కూడా ఈ నీటితో కలిసిపోయి మురికి నీరుగా నారుతోంది .

-4 లో




# పెన్ పవర్
## ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు


## ఇసుక పంపిణీ పై వచ్చే
# ఫిర్యాదులన పరిష్కరించాలి. కలెక్టర్.





**అమలాపురం ,పెన్ పవర్ , స్టాఫ్ రిపోర్టర్ జూలై 31:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత ఇసుక పంపిణీ కార్యక్రమం పై వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పూర్తిగా విచారించి పరిష్కరిస్తూ నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్ట ర్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఖనిజాభివృద్ధి సంస్థ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి ఇసుక కమిటీ అధ్యక్షులు ఆర్ మహేష్ కుమార్ అధ్యక్షతన కమిటీ సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అక్రమంగా కాంట్రాక్టర్లు వద్ద నిలువ ఉన్న 10 ఇసుక నిల్వలపై పూర్తిస్థాయిలో విచారించి ఆ కట్టడాలు కు సంబంధించి అనుమతులు ఉన్నది లేనిది ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ వివరాలు సేకరిస్తూ ఆ నిల్వలు కు సంబం ధించి సరైన ఆధారాలను సమర్పించాలని లేనిపక్షంలో ఆయా ఇసుక నిల్వలను వేలం వేయడం జరుగు తుందన్నారు. అదేవిధంగా రెండు చోట్ల లేఅవుట్లలో ఇల్లు నిర్మించేందుకు నిల్వ ఉంచిన ఇసుకను అన్ని కోణాల్లో విచారించి నివేదిక సమర్పించాలన్నారు. ఇసుక సరఫరా కి సంబంధించి ఆన్లైన్ టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా అందిన ఫిర్యా దులపై తక్షణమే స్పందిం చాలని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా స్టాక్ యార్డులలో ఇసుక సరఫరా అవుతోందని జొన్నాడ స్టాక్ యార్డ్ ముంపు లో ఉందని తెలి పారు. మత్స్యశాఖ పోర్టు సిబ్బంది జిల్లా వ్యాప్తంగా మత్స్యకార సొసైటీల వద్దనున్న బోటుల స్థితిగతులు ఫిట్నెస్ ధ్రువీకరణ పత్రాలతో నివేదిక సమర్పించాల న్నారు. డి టి ఓ ఇసుక రవాణా ఏజెన్సీలు సమన్వయంతో ఇసుక రవాణా చార్జీలు దూరాలను పరిగణలో తీసుకుని మూడు రోజుల్లో ధరలను నిర్దేశిస్తూ నివేదిక సమర్పించాలని ఆదేశించారు ఫలానా స్టాక్ యార్డులో రోజువారి ఎంత పరిమాణంలో ఇసుక సరఫరా చేయడం జరుగుతుందో ముందుగా విస్తృత ప్రచారం గావిస్తూ వాహ నాలు వెయిటింగ్కు ఆస్కారం లేకుండా చర్యలు గైకొనాలన్నారు క్యూలైన్లు మేనేజ్మెంట్ వాహనాల రద్దీ ప్రక్రియలపై సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వారు రోజువారి రెండు స్టాక్ యార్డ్ లను పర్యవేక్షించేలా డిటిఓ ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖనిజాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ జియాలజిస్ట్ జి కృష్ణమూర్తి, రియాల్టీ ఇన్స్పెక్టర్ వి సుజాత, ఆర్డీవోలు ఎస్ సుధా సాగర్ జి కేశవర్ధన్ రెడ్డి జెవివి సత్యనా రాయణ మత్స్యశాఖ అధికారి ఎన్ శ్రీనివాసరావు డిటిఓ అశోక్ ప్రతాప్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పౌరసరఫరాల వ్యవస్థ బలోపేతానికై
## అభిప్రాయాల సేకరణ.



**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,జూలై 31:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌరసరఫరాల వ్యవస్థ బలోపే తానికై క్షేత్రస్థాయి నుండి అభిప్రాయాలు సేకరిం చడం జరుగుతో%శీ%దని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ సమావేశపు హాలు నందు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పౌరసరఫరాల అధికారులు మధ్యా హ్న భోజన పథకం అంగన్వాడీ కేంద్రాలు, సాంఘిక సంక్షేమ బీసీ సంక్షేమ వసతి గృహ అధికారులు నుండి సూచనలు సలహాలు స్వీక రించారు. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారులు తమ సూచనలను తెలుపుతూ పోర్టిఫైడ్ స్టీమ్డ్ రైస్ సరఫరా చేస్తే రుచికరంగా పోషక విలువలు ఉండే విధంగా వండి వడ్డిస్తే మంచి ప్రయోజనం ఉంటుందని కావున పోర్టీ ఫైడ్ స్టీమ్డ్ రైస్ తో పాటుగా పప్పు, ఆయిలు చోడి పిండి బెల్లం చిరుధాన్యాలు పౌరసరఫరాల శాఖ నుండే డోర్ డెలివరీ చేయాలని తెలిపారు. వంటలు వండే సిబ్బందికి కూడా పోషక విలువలు సమృద్ధిగా అందేలా వివిధ రకాల వంటలను తాజాగా వండి వడ్డించే విధానాలపై నూతన ఒరవడిని అవలంబిం చాలన్నారు. గతంలో మండపేట ప్రాంతంలో స్టీమ్ రైస్ పైలెట్ ప్రాజె క్టుగా సరఫరా చేయడం జరిగిందని ఈ వంటకంపై ఆశించిన ఫలితాలు రావడం జరిగిందన్నారు. ఎన్ఫో ర్స్మెంట్ విభాగంలో కూడా చెక్పోస్టుల వద్ద డిప్యూటీ తాసి ల్దార్లను నియమించి ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్టమైన చర్యలు గైకొనాలని, అక్రమ బియ్యం పై 6%ఖ% కేసులు పెట్టడంతోపాటు అక్రమ రవాణాకు వినియోగించే వాహనాల డ్రైవర్ల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు వాహన ఆర్సి బుక్కులను రద్దు పరచాలని పౌరసరఫరాల డిప్యూటీ తాసిల్దార్లు సూచించారు. అవసరమైతే తరచుగా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు కూడా బనాయించాలని సూచించారు. ఐ వి ఆర్ ఎస్ సిస్టం ద్వారా ఫిర్యాదులు వస్తున్నాయని డెలివరీ సిస్టంలో మార్పులు చేయాలని మొబైల్ డిస్పెన్సరీ యూనిట్ ద్వారా నిత్యవసరాలు సరఫరా చేయడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర వుతున్నాయని పూర్వపు డీలర్ వ్యవస్థను పునర్ద రించి అమలయ్యే లా చూడాలన్నా రు. ప్రభుత్వ ఆశయాలకు అను గుణంగా మెనూ ప్రకారం లక్షిత చిన్నారులు, విద్యార్థులకు పోషక విలువలు మెండుగా అందేలా

-4 లో

## అన్న క్యాంటీన్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆనందరావు .





**అమలాపురం టౌన్, పెన్ పవర్, జూలై 31**:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన అన్న క్యాంటీన్ కు బుధవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఎమ్మెల్యే అమలాపురం పట్టణ మున్సిపల్ ఆవరణలో శంకుస్థాపన చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతమంది పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను నాడు 2015లో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించడం జరిగిందని ఆ తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అన్నారు,అదేవిధంగా నేడు మరల అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నాణ్యతతో కూడిన అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరుగుతుంది దీనిలో బుధవారం శంకుస్థాపన చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి నాగేంద్ర సత్య నాగమణి,కౌన్సిలర్ లు మట్టపర్తి నాగేంద్ర, ఆశెట్టి ఆది బాబు, మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్,జనసేన పార్టీ రాష్ట్ర డాక్టర్స్ సెల్ సెక్రెటరీ కొప్పుల నాగ మానస, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, అల్లాడి సోంబాబు మరియు తెలుగుదేశం పార్టీ మరి బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అలైన్మెంట్ పై చర్చలి: పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలు మరియు నూతన బ్రిడ్జిల నిర్మాణం, రైల్వే అలైన్మెంట్ మార్పుపై చర్చ జరిగింది, ఈ చర్చలో పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యపై రహదారుల వెడల్పు వంతెన నిర్మాణం అంశాలపై చైర్మన్ మరియు కౌన్సిల్ సభ్యులతో ఎమ్మెల్యే ఆనందరావు చర్చించడం జరిగింది,అదేవిధంగా రైల్వే నిర్మాణంలో పాత అలైన్మెంట్ వలన ఎదురయ్యే ఇబ్బందులు పై మార్పు చేస్తే ట్రాఫిక్ సమస్యకు మరియు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు.

## ముంపు బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం :కలెక్టర్

- కనగాయలంక, పెదలంక గ్రామాలలో కలెక్టర్ పర్యటన



**పోడూరు, పెన్ పవర్, జూలై -31:**గోదావరి వరద వంపునకు గురైన బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. యలమంచిలి మండలంలోని కనగాయలంక, పెదలంక గ్రామాలలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బుధవారం పర్యటించి, స్థానిక ప్రజలతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తొలుత తూర్పుగోదావరి జిల్లా సఖినేటిపల్లి మండలం చాకలి పాలెం రేవు నుండి పడవలో ప్రయాణించి పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి లంక చేరుకున్నారు. లంక ప్రాంతంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణించి, స్థానికంగా ఉన్న పరిస్థితులను, పంట నష్టంపై ఆరా తీశారు. ప్రభుత్వం అందిస్తున్న 25 కేజీల బియ్యం, ఇతర నిత్యవసర వస్తువులు అందరికీ అందాయా? పశు గ్రాసంకు ఇబ్బంది లేకుండా పశువులు దాణా అందిందా? ఇక్కడ ప్రధానంగా ఏమి పంటలు పండిస్తారు, ఎంత మేర నష్టం జరిగింది తదితర వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. నిత్యవసర వస్తువులు అందరికీ అందాయని, పశువుల దాణాకు ఇబ్బంది లేదని స్థానిక ప్రజలు తెలిపారు. కనగాయలంకలో సుమారు 750 ఎకరాలలో కొబ్బరి తోటలు, తమలపాకులు, కూరగాయలు సాగు చేయడం జరుగుతుందన్నారు. 40 ఎకరాల్లో తమలపాకులు సాగు చేయగా 30 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, అలాగే 10 ఎకరాల్లో కూరగాయల పంటలు దెబ్బతిన్నాయని, సుమారు 43 మంది రైతుల వరకు నష్టపోయారని సచివాలయం వ్యవసాయ కార్యదర్శి జిల్లా కలెక్టర్ కు వివరాలను అందించారు. పంట నష్టం వివరాలు పక్కగా లెక్కించాలని విఆర్ఓ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కనగాయలంక తుఫాన్ షెలర్ భవనం నందు ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపును సందర్శించి గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎవరినైనా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారా, పాము, తేలు, కుక్క కాటుకు సంబంధించిన మందులన్నీ అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. పెదలంక కాజ్ వే, గ్రామంలోని పరిస్థితులను పరిశీలించారు. ఈ పర్యటనలో నరసాపురం ఆర్డీవో యం.అచ్యుత్ అంబరీష్, యలమంచిలి తాహసిల్దార్ సి.హెచ్ విజయశ్రీ, ఎంపీడీవో పి శ్రీనివాసరావు డిప్యూటీ తాహసిల్దార్ పూడి దేవిడ్ సన్, వీఆర్వో ఎస్.లక్ష్మి, గ్రామ సర్పంచ్ టీ.నాగరాజు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు,

## ప్రజా సమస్యలపై పరిష్కారంపై ఎందుకంత నిర్లక్ష్యం



- మున్సిపల్ అధికారులపై కౌన్సిలర్లు ఆగ్రహం
- వాడీవేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 31 :** ప్రజా సమస్యల పరిష్కారంపై మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంపై కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉంటున్నాయని, దీనిపై ఎందుకు అంత అలసత్వం వహిస్తున్నారని అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కౌన్సిలర్ ఆరెళ్ల వీర్రాఘవరావు మాట్లాడుతూ పట్టణంతో తమ వార్డులో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంటోందని, కేవలం ప్రధాన వీధుల్లోనే కాకుండా శివారు ప్రాంతాల్లో కూడా పారిశుధ్య నిర్వహణ చేపట్టాలన్నారు. పట్టణంలో సరైన పారిశుద్యం నిర్వహణ లేకపోవడం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ మాట్లాడుతూ పట్టణ ప్రణాళికా విభాగంలో టీపీవో లేకపోవడంతో అస్తవ్యస్తంగా మారిందని, పట్టణంలో ఆక్రమణలు పెరిగిపోతున్నాయన్నారు. సచివాలయ సిబ్బంది సేవలను సక్రమంగా వినియోగించుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. కౌన్సిలర్ విడదాసరి రాజా మాట్లాడుతూ తమ వార్డులో విద్యుత్ లైట్ల సమస్యపై ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడంతో ఇంజనీరింగ్

-4 లో

# అవసరం లేని ఆపరేషన్లను ప్రోత్సహించకండి...





**ఐఎంఏ సత్కార సభలో ఎమ్మెల్యే నల్లమిల్లి...**

**అనపర్తి,పెన్ పవర్,జూలై 31.**బిడ్డ సాధారణంగా జన్మించే అవకాశం ఉన్నప్పటికీ కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యం ఏదో సాకు చూపించి ఆపరేషన్ నిర్వహించి బిడ్డను తీసే కార్యక్రమం చేపడుతున్న తీరు బాధాకరమని దీని నుంచి ప్రైవేట్ వైద్యులు బయటకు రావాలని అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. అనపర్తి వైద్యాలయంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అనపర్తి శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి జరిగిన సన్మాన సత్కార కార్యక్రమంలో ఆయన పై విధంగా స్పందించారు. ఆపరేషన్ చేసి బిడ్డను బయటకు తెచ్చే విధానం, కొంతకాలానికి గర్భసంచిలను తొలగించే విధానం అతి మిక్కిలి స్థాయికి చేరిపోయిందని అనపర్తి మండపేట ప్రాంతాలలో 62 శాతం ఉందని ఇది ప్రమాదకరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిక చేసిందని ఆయన చెప్పారు. ఆ హెచ్చరికను దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యకరమైన సమాజాన్ని తయారు చేసుకోవడంలో కొందరు అవలంబిస్తున్న విధానాల్లో మార్పులు రావలసిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థతో అనుబంధం ఉన్న జిఎస్ఎల్ డెంటల్ టీం వచ్చే వారంలో అనపర్తి మండలంలో సుమారు నెలరోజుల పాటు ప్రత్యేకమైన సర్వే నిర్వహించి అవసరమైన వారికి పూర్తిస్థాయి వైద్యాన్ని అందించేందుకు ముందుకొస్తున్నారన్నారు. వైద్యులు అంటే తనకెంతో గౌరవం అని తాను చిన్నప్పటి నుంచి రాయవరానికి చెందిన డాక్టర్ కేవీఆర్ రెడ్డి (గొల్లారెడ్డి)ని చూస్తూ పెరిగానని ఆయన నా జీవితానికి మార్గదర్శని చెప్పారు వైద్యులందరూ తాను చేపట్టే వైద్య పరమైన కార్యక్రమాలకు అండదండలు గా ఉండాలని వారికి విజ్ఞప్తి చేశారు. ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ నవీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైద్యులు పలు అంశాలపై మాట్లాడారు. అనంతరం రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులను వైద్యులు వారి కుటుంబ సభ్యుల సమేతంగా పూలమాలలు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నేత్ర వైద్యులు తేతలి సత్యనారాయణ రెడ్డి, సిహెచ్ సూపరిండెంట్ తాడి రామగుర్రె రెడ్డి ఐఎంఏ సభ్యులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు నగదు పంపిణీ





**– సబ్,కలెక్టర్ యస్.ప్రశాంత్,కుమార్**

**వి.ఆర్.పురం పెన్,పవర్.జూలై 31** :ప్రభుత్వం ప్రకటించిన 3000 రూపాయల నగదును వరద బాధితులకు పంపిణీ చేయడం జరుగుతుందని రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులకు మూడు వేల రూపాయలు చొప్పున ఇస్కున ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమాని బుధవారం సబ్ కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ వి. ఆర్. పురం మండలంలోని పెద్ద మట్టపల్లి,916 కుటుంబాలకు,చిన్న మట్టపల్లి,

1216 కుటుంబాలకు,ములకన పల్లి 655 కుటుంబాలకు కుందులూరు,503 కుటుంబాలకు 3000 రూపాయలు చొప్పున నగదు వరద బాధితులకు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.వడ్డీ గూడెం,ధర్మ తాళ్ల గూడెం,వి.ఆర్.పురం 1939 కుటుంబాలకు వరద సహాయంగా 25 కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.వరద బాధితులకు ఎక్కడికి అక్కడ వరద సహాయ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు అందజేయుచున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యమంలో సబ్ కలెక్టర్,తాసిల్దార్,సయ్యద్,మౌలానా పాజిల్,ఎంపీడీవో ఫణీంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## పౌరసరఫరాల వ్యవస్థ బలోపేతానికై అభిప్రాయాల సేకరణ.

- 3 పేజి తరువాయి

చర్యలు చేపట్టాలన్నారు ఎండియు వాహనాలలో సీసీ కెమెరాలు నిఘా కొరకు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పౌష్టికాహారం అందించడంలో భాగంగా ఏరకంగా తయారు చేసి తాజాగా వ%శీ%డి వడ్డిస్తే ఎక్కువ మంది పిల్లలు ఇష్టపడి తింటున్నారో ఆయా రీతిలో కార్య క్రమాలు అమ లు చేస్తూ ప్రభుత్వ ఆశయాలను సిద్ధింప చేయాల న్నారు. అదేవిధంగా పౌరసరఫరాల వ్యవస్థ పూర్తిస్థాయిలో సజావుగా సేవలు అందించే దిశగా పలు సూ చనలు చేయాలని ఆమె కోరారు ఈ సూచనలు అన్నింటిని క్రోడీక రించి ప్రభుత్వానికి నివేదించడం జరుగు తుందని ఆమె స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో డిఎస్ఓ ఏ పాపారావు ఆర్డీవో జీ కేశవర్ధన్ రెడ్డి ఐసిడిఎస్ పిడి ఎం ఝాన్సీ రాణి సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ పి జ్యోతిలక్ష్మి దేవి, బీసీ వెల్ఫేర్ ఎస్సీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల అధికారులు డిఇఓ కమల కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పరిష్కారంపై ఎందుకంత నిర్లక్ష్యం

- 3 పేజి తరువాయి

అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ ఆకుల కృష్ణ బాపూజీ మాట్లాడుతూ మెయిన్ రోడ్డులో పైపులైన్ల నిర్మాణ సమయంలో తీసిన గోతులను సక్రమంగా పూడ్చకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని దీనిపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పలు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి, డీఇఇ కె.వి.ఎం.ఎం.ఆదినారాయణ, ఏఈ కె. జీవప్రసాద్, మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతీరాణి, శానిటరీ ఇనస్పెక్టర్ డి. దావీదురాజు, రెవెన్యూ ఆఫీసర్ వేదుల చంద్రశేఖరం, రెవెన్యూ ఇనస్పెక్టర్ డి.డి.సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## సార్ ఈ రోడ్డు పరిశీలించండి...

- 3 పేజి తరువాయి



శానిటేషన్ డ్రైవ్ లో ఈ గోతుల లో నీరును తరలించే ఏర్పాటు చేస్తారని చూసినా, ఇక్కడ కార్యదర్శి పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీటితో పాటు వాడుకునేరు రోడ్డుపైకి రావడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.వెంటనే వీటిని తొలగించి వాడుక నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## చింతూరు శబరి ఒడ్డు వాసుల నీళ్ల కష్టాలు





**చింతూరు, పెన్ పవర్, జూలై 31:**దేవుడు వరమిచ్చినా పూజారి ప్రసాదం పెట్టలేదన్నట్టు ఉంది చింతూరు శబరి ఒడ్డు వాసుల నీటి కుళాయి కష్టాలు.

శబరి ఒడ్డు వాసులకు చాలా కాలం నుంచి ప్రభుత్వ కుళాయిలు రాకా చాల ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారులుకు తెలియజేసిన వారు స్పందించలేదని అవేదన వ్యక్తం చేస్తున్నారు. శబరి నది ఒడ్డున ఉన్న వారు కావడంతో అక్కడ నుంచి కష్టంగానే ఒడ్డు ఎక్కి నీళ్లు తెచ్చుకునటున్నారు. కానీ ఇప్పుడు వరదలు రావడం శబరి ఉగ్రరూపం దాల్చడంతో తెచ్చుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉంటే గత పది రోజులు క్రితం జిల్లా కలెక్టర్ వరద ముంపు గ్రామాల పర్యటన లో భాగంగా శబరి ఒడ్డుకు రావడంతో వారి బాధలను ఒడ్డు వాసులు తెలపగా సంబంధిత అధికారులుకు తక్షణమే వారి సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆదేశాలు అములుకాలేదు ఒడ్డు వాసులకు పంచాయతీ నీళ్లు రాకపోవడంతో సోషల్ మీడియా గ్రూప్స్ లలో కలెక్టర్, ఆర్డీవో స్థాయి అధికారులు జారీచేసే ఆదేశాలు. క్షేత్రస్థాయిలో పట్టించుకోవడం లేదని బాధితులు మాకు వాటర్ ఇవ్వండి మహాప్రభూ అని వేడుకుంటున్నారు.

## గుండుగల్లు హరిజనవాడకు టీడీపీ నాయకుని సొంత నిధులతో త్రాగునీటి పరిష్కారం?



**పలమనేరు జూలై 31,(పెన్ పవర్):**గంగవరం మండలంలోని గుండుగల్లు గ్రామం నందుగల హరిజనవాడకు టీడీపీ నాయకుడు జయసింహ తనసొంత నిధులతో త్రాగునీటి సమస్యను పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఈమేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని హరిజనవాడ నందు నీరు పుష్కలంగా వున్నా అది దాదాపు చాలామందికి అందుబాటులో లేక ఇబ్బంది పడేవాళ్ళని ఆయన అన్నారు. ఈసమస్యని తన దృష్టికి గ్రామస్థులు తీసుకుని వచ్చారన్నారు. గ్రామంలో ఐదు సంవత్సరాల క్రితం గ్రామసమస్య పరిష్కార వేదిక అనే ఒక వాట్సాప్ గ్రూప్ ద్వారా గ్రామంలోని ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయడమే కాక గ్రామపంచాయతీలో ఎవరికి ఏసమస్య వచ్చినా అవి అధికారులు దృష్టికి మరియు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరించబడేదని అన్నారు. అయితే ఈనీటి సమస్య, మురుగు కాలువల సమస్యలు సంవత్సరాల తరబడి తీరక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.నీటిని తెచ్చుకోవడం కోసం మహిళలు పడే కష్టాలను చూసి తట్టుకోలేక,సమస్య పరిష్కారం కొరకు దాదాపు 20వేల రూపాయల సొంతనిధులు ఖర్చు చేసి గుండుగల్లు గ్రామంలోని హరిజనవాడలో కొన్ని కుటుంబాలకి ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేశామన్నారు.

**పంచాయతీ నిధులు ఉన్నా ఖర్చు చేయరా?**

గుండుగల్లు పంచాయతీ ఖాతాలో 15వ ఆర్థిక సంఘంనిధులు ఉన్నా,వాటిని ప్రజా అవసరాలకు సర్పంచ్ ఉపయోగించడం లేదని,ఇక చేసేది ఏమీ లేకనే తాను ఈనిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. తనకు ఎటువంటి అధికారం లేకపోయినా పంచాయతీలోని అన్నిగ్రామాల్లో ఉన్నటువంటి ప్రజాసమస్యలు తన దృష్టికి వస్తే ఖచ్చితముగా వాటిని పరిష్కరించడానికి వెనుకాడనని ఆయన మరోసారి గట్టిగా చెప్పారు.

# మహిళా శక్తి రుణం తీర్చుకోలేనిది...


- ఎమ్మెల్యే నల్లమిల్లి....



**అనపర్తి,పెన్ పవర్,జూలై 31.**గతించిన సార్వత్రిక ఎన్నికలలో నియోజకవర్గంలోని పలువురు మహిళలు మహిళా శక్తిగా ఏర్పడి నా గెలుపు కోసం కృషి సల్పిన మహిళల రుణం ఎన్నటికీ తీర్చుకోలేనని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. రామకృష్ణారెడ్డి విజయంలో కీలకంగా మారిన మహిళలను పాలమూరుకు చెందిన వనములు అనే మీడియా రిపోర్టర్ బుధవారం చిరు సత్కారం చేశారు. నియోజకవర్గ కేంద్రమైన అనపర్తి లోని మాజీ ఎంపీపీ, జడ్పిటిసి కర్రి శేషారత్నం నివాసంలో మహిళలకు జరిగిన సత్కార కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి దంపతులు హాజరయ్యారు. వనుముల కోరిక మేరకు ఆ దంపతులు చేతులు మీదుగా నూతన వస్త్రములు మెమెంటోల్తో ఘనంగా సత్కరించారు. అనంతరం మహిళా శక్తి సభ్యులు రామకృష్ణారెడ్డి దంపతులను పూలమాల శాలువాలతో అభినందించారు.

## విద్యా కమిటీలకు మోగిన ఎన్నికల నగారా....

- పేరెంట్స్ కమిటీగా ఉన్న పేరును స్కూల్ మేనేజ్మెంట్ కమిటీగా మార్పు....
- ఆగష్టు 8న ఎన్నికలు ...



స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలను పునర్వ్యవస్థీకరించడానికి ప్రైవేట్ మేనేజ్మెంట్ పాఠశాలలు మినహా అన్ని పాఠశాలల్లో ఎన్నికల నిర్వహణ షెడ్యూల్ క్రింద విధంగా ఉంది.

| క్రమ సంఖ్య | తేదీ | నిర్వహించాల్సిన కార్యక్రమము | సమయం |
|---|---|---|---|
| 1 | 01-08-2024 (గురువారం) | స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల (SMC సభ్యులు, చైర్మన్ వైస్ చైర్మన్) పునర్వ్యవస్థీకరణ కోసం ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ | ఉదయం 10 గంటలకు |
| 2 | 01-08-2024 (గురువారం) | నోటీసు బోర్డులో ఓటరు జాబితా ప్రదర్శన | మధ్యాహ్నం 2 గంటలకు |
| 3 | 05-08-2024 (సోమవారం) | ఓటరు జాబితాపై అభ్యంతరాలను తెలియజేయడం మరియు ఏవైనా ఫిర్యాదులు ఉంటే వాటిని పరిష్కరించడం | ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు |
| | | ఎన్నికల నిర్వహణ కోసం తుది ఓటరు జాబితాను ఖరారు చేయడం మరియు నోటీసు బోర్డులో ప్రదర్శించడం | మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు |
| 4 | 08-08-2024 (గురువారం) | ఎన్నికల నిర్వహణ పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యుల పునర్వ్యవస్థీకరణను ముగించడం | ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు |
| | | స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులచే చైర్మన్ , వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహణ | మధ్యాహ్నం 1 గంట 30 నిమిషాలకు |
| | | స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, చైర్మన్ వైస్ చైర్మన్ చేత ప్రమాణ స్వీకారం | మధ్యాహ్నం 2 గంటలకు |
| | | మొదటి స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించడం | మధ్యాహ్నం 3 గంటల నుండి 3 గంటల 30 నిమిషాల వరకు |

**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 31** :మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో యాజమాన్య కమిటీ ఎన్నికలు ఆగస్టు 8వ తేదీన జరగనున్నాయని మండల విద్యాశాఖ అధికారి టి. జోసఫ్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించి పాఠశాలల వారీగా సంబంధిత ప్రధానోపాధ్యాయులు నేడు ప్రకటనను జారీ చేయనున్నారు. ఈ ఎన్నికల్లో పిల్లల తల్లిదండ్రులు ఆయా పాఠశాల పరిధిలో పాల్గొననున్నారు. ప్రభుత్వ పాఠశాల యాజమాన్య కమిటీల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యుల భాగస్వామ్యంతో వీటిని ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీ పాఠశాలలో తరగతులు నిర్వహణ, నిధుల వినియోగం, ప్రభుత్వ పథకాల అమలు తీరు తదితర వాటిని పర్యవేక్షించనున్నాయి. ఎన్నికల అధికారిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వ్యవహరిస్తారు. ఆగస్టు 8వ తేదీన ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఓటింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల్లో పాఠశాలలో ప్రతి తరగతి నుంచి ముగ్గురు తల్లిదండ్రులను సభ్యులుగా ఎన్నుకుంటారు. వీరిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇతరుల నుంచి సభ్యులు ఒక్కొక్కరు చొప్పున కచ్చితంగా ఉండాలి. ఎన్నికైన సభ్యులు రెండు సంవత్సరాల పాటు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలో పాలకపక్షంగా ఉంటారు.

## ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని దివ్యాంగులందరు సద్వినియోగం చేసుకోవాలి.... ఎంపీడీవో బడే రాజేశ్వరరావు



**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 31** :ఆగస్టు 3వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు జగ్గంపేట ఎంపీడీఓ కార్యాలయం నందు జగ్గంపేట నియోజకవర్గ శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉపకరణాలను ALIMCO సంస్థ ద్వారా అందజేయడానికి శిబిరములు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంపీడీవో రాజేశ్వరరావు తెలిపారు. కిర్లంపూడి మండలానికి సంబందించిన దివ్యాంగులు సదరు అవకాశం వినియోగించు కోవలసిందిగా ఎంపీడీవో కోరారు.

## పోచవరం పంచాయతీ పరిధిలో శానిటేషన్ పనులు





**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 31:**పోచవరం గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ కాకర్ల హేమలత ఆధ్వర్యంలో దోమల నివారణకు డ్రైనేజీలలో దోమలు నివారణ మందును స్ప్రే చేయడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి రామలక్ష్మి తెలియజేశారు. వర్షాల కారణంగా నీరు నిలబడుతున్న ప్రదేశాలలో డ్రైనేజీలలోకి మురుగునీరు మళ్లించటం, అదేవిధంగా డ్రైనేజీలలో ఉన్న చెత్తను ఎప్పటికప్పుడు తీయించడం, వీధులను శుభ్రం చేయించడం, శానిటేషన్ వంటి కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన భాజపా నాయకులు



**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 31** :మండలంలోని సోమవారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు యాడాలి రాంబాబు ఆధ్వర్యంలో పాఠశాలలో పిల్లలకు మధ్యాహ్న భోజనాలు ఏ రకంగా అందిస్తున్నారో పరిశీలించి స్వయంగా చిన్నారులకు వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బిజెపి కిషన్ మోర్చ అధ్యక్షులు మచ్చా వెంకటరమణ, మండల కార్యవర్గ సభ్యులు ఏనుగు పిల్లి జల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## జననేత మూలారెడ్డి వర్ధంతి సందర్భంగా మెగా వైద్య శిబిరం.. పందలపాకలో విగ్రహావిష్కరణ.



**అనపర్తి,పెన్ పవర్,జూలై 31:**అనపర్తి నియోజకవర్గం జన హృదయ నేతగా ప్రజల గుండెలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి రెండవ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు అభిమానులు శ్రేయోభిలాషులు సంయుక్తంగా మెగా మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేసి భూత భవిష్యత్తు కాలాలకు రోల్ మోడల్ గా నిలిచిన మూలారెడ్డి దివంగతులైన ప్రజల హృదయాల్లో నిలిచే ఉన్నారని వారి ఆకాంక్షల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ శిబిరాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ శిబిరంలో 14 రకములకు రుగ్మతలకు సంబంధించిన వైద్యులు అందుబాటులో ఉంటారని జిఎస్ఎల్, ట్రస్ట్ హాస్పిటల్ కి సంబంధించిన వైద్య నిపుణులు రోగులను పరీక్షిస్తారని, రోగ నిర్ధారణ చేసి అవసరమైన వారికి మందులను కూడా ఉచితంగా అందజేస్తారని తెలిపారు. అంతకుముందు పందలపాక గ్రామంలో గ్రామస్తులు మూలారెడ్డి అభిమానులు ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆవిష్కరిస్తారని ఆయనతోపాటు పలువురు మంత్రులు ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు పాల్గొంటారని చెప్పారు. మండలంలోని రామవరం గ్రామంలో గురువారం ఉదయం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పింఛన్ల పంపిణీ కార్యక్రమం కూడా జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమాలకు మూలా రెడ్డి గారి అభిమానులు కూటమి కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు.

## ఆయుర్వేదమే అన్ని రోగాల నుండి రక్షించే ఆయుధం




- ఆయుర్వేద వైద్య నిపుణులు జమాల్ ఖాన్.



**చింతూరు, పెన్ పవర్, జులై 31:**ఆయుర్వేద వైద్యమే సకల రోగాలను తరిమికొట్టే వజ్రాయుధమని, ప్రతి ఒక్కరూ వనమూలికా వైద్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ఉద్ఘటించారు. తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట అఖిలభారత పద్మశాలి అన్నదాన సత్రం నందు ఈనెల 29, 30, 31, మూడు రోజులు పాటు నిర్వహించిన సాంప్రదాయ వైద్య విజ్ఞాన సదస్సు, శిక్షణ తరగతుల కార్యక్రమానికి జమాల్ ఖాన్ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం నించారు. చివరి రోజు జరిగిన ఆయుర్వేద వైద్యుల సన్మాన అవార్డు కార్యక్రమంలో జమాల్ ఖాన్ పాల్గొని మాట్లాడినారు. ప్రపంచ దేశాలు నేడు ఆయుర్వేద వైద్యం వైపు చూస్తున్నాయని అల్లోపతి వైద్యంతో నయం కానీ మొండి రోగాలు సాంప్రదాయ ఆయుర్వేద వనమూలిక వైద్యంతో నయమవుతున్న దృష్ట్యా వనమూలికల వైద్యులు అందరూ కలిసి పురాతన సాంప్రదాయ వైద్యాన్ని కాపాడాలని మన ముందు తరాల వారు కూడా ఆయుర్వేదాన్ని నమ్ముకుని వందల ఏళ్ళు ఆయురారోగ్యాలతో ఈ భూమి మీద జీవించడం జరిగిందని. నేడు మితిమీరిన కలుషిత ఆహారం తీసుకుంటూ రసాయనిక పదార్థాలతో పండించిన పంటలను తింటూ రోగాలను బారిన పడి అర్థయుసు తో జీవితం ముగిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఒక ఒక మొక్క 100 రోగాలకు ఉపయోగపడుతుందని ఔషధ మొక్కల పట్ల ప్రభుత్వం ప్రజలు కూడా అవగాహన కలిగి ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ భావితరాలకు మంచి వాతావరణాన్ని ఆరోగ్యాన్ని అందించాలని దానికి గాను ప్రభుత్వం ఆయుర్వేద వనమూలిక వైద్యులకు సహాయ సహకారాలు అందించి ప్రోత్సహించాలని సందర్భంగా తెలియజేశారు. అల్లోపతి మందులు వాడితే దుష్ఫలితాలు ఉంటాయేమో కానీ ఆయుర్వేదంతో ఎటువంటి హాని జరగదని అన్నారు. వంటింటి చిట్కాలతో ప్రారంభమైన ఆయుర్వేదం నేడు దేశ దేశాల్లో కూడా ఆదరణ పొందుతుందని ఎటువంటి ఆటుపోట్లు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కోవాలని దానికి గాను పారంపర్య తెలంగాణ ఆంధ్ర సంఘం సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం తెలంగాణ పారం పర్య సంఘం అధ్యక్షులు యాత్రి మహాబుషి, ప్రధాన కార్యదర్శి ఆరూరి బాల నరసయ్య, ఉపాధ్యక్షులు శ్రీ రామంచ శ్రీనివాస్, అయితా రాజయ్య జమాల్ ఖాన్ను శాలువా కప్పి మెమొంటోను అందజేసి ఘనంగా సన్మానించారు. మరికొందరి కి మెమొనుటోళ్ళతో పాటుగా శాలువాలతో సత్కరించినారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా మేందర్ గౌడ్, యాదగిరిగుట్ట దేవస్థానం ఏవో ఏ భాస్కర్. టీడీయూ హరి రామమూర్తి, జిఐఎంపి, సూపర్డెంట్ రిటైర్డ్ డాక్టర్ సురేష్ జెకోటియ, కాళీ చరణ్ ఎస్టర్డే ఐఏఎస్ సెక్రటరీ తెలంగాణ బయో వర్సిటీ, ఆంధ్ర ప్రదేశ్ పారంపర్య వైద్య సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ రాజు, కోశాధికారి బాలకృష్ణ, జాతీయ పారం పర్య వైద్య మహా సంఘం అధ్యక్షులు ఆనందయ్య, పండిట్ శ్రీనివాస్,శ్రీశైలం భవాని, బి ఎం ఎస్ వైద్యులు ఖాజావలి, ముసద్దిక్, తస్లీమా, హర్షియా, సాయి నికిత ఫరీద్ మరియు ఎస్కే సుబహాని తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో సువార్తిక వార్షికోత్సవ క్రైస్తవ ర్యాలీ.



**ఏలేశ్వరం, పెన్ పవర్,జూలై 31:** ఏలేశ్వరంలో సువార్తిక వార్షికోత్సవ క్రైస్తవ ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 1842వ సంవత్సరంలో జూన్ 31న రెవరెండ్ డాక్టర్ జాన్ క్రిస్టియన్ ఫెడరిక్ హాసయర్ ఫౌండర్ ఆంధ్ర సువార్తిక లూథరన్ సంఘం ఏర్పాటు చేసిన దగ్గర నుండి ఆంధ్ర సువార్తిక లూథరన్ సంఘంలో కేవలం సువార్తకు మాత్రమే పరిమితం కాకుండా విద్య,వైద్యం మరియు సామాజిక కార్యక్రమాలలో అలాగే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నేనే మార్గం,నేనే సత్యం,నేనే జీవం అన్న ఏసుక్రీస్తు మాటలను నిజం చేస్తూ అనేక సామాజిక కార్యక్రమాలు,చేస్తూ క్రీస్తు నిజ జీవిత సత్యాన్ని బోధిస్తూ,ఏజెన్సీ ముఖద్వారం అయినా ఏలేశ్వరం గ్రామంలో అలాగే అనేక వెనుకబడిన ప్రాంతాలలో సువార్తను ప్రకటిస్తూ ప్రతి సంవత్సరం జులై 31న సువార్తిక వార్షికోత్సవ క్రైస్తవ ర్యాలీ జరుపుకుంటున్న సందర్భంగా ర్యాలీని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు మండల అను కాంపౌండ్,చర్చ్ కాంపౌండ్ లూదరన్ చర్చ్ సంఘ విశ్వాసులు,గురు మండల అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్, సంఘ సి ఆర్ కె. రాజమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 8న విద్యా కమిటీ ఎన్నికలు



**గండేపల్లి, పెన్ పవర్, జూలై 31:** 2024 – 25 విద్యా సంవత్సరం సంబంధించి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ వెలువడింది. ఆగస్టు 1న ఉదయం 10 గంటలకు అన్ని పాఠశాలల్లో నోటిఫికేషన్ విడుదల చేయవలసిందిగా ప్రధానోపాధ్యాయులకు ఆదేశించడం అయినది. ఆగస్టు 8వ తేదీన ఈ ఎన్నికలు అన్ని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించబడతాయి కావున అందరు ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ ఉత్తర్వులు పాటిస్తూ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించవలసిందిగా కోరడమైనది. సదరు నోటిఫికేషన్ కు సంబంధించి మండల విద్యాశాఖ అధికారులు నాయక్, వెంకట రెడ్డి మండల అభివృద్ధి అధికారికి సమాచారాన్ని అందించారు.

## ఎమ్మెల్యే నెహ్రూ పరామర్శ



**గండేపల్లి, పెన్ పవర్, జూలై 31:** గండేపల్లి మండలం జడ్ రాగంపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కందుల గోవింద్ చౌదరి ఇటీవలే ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకుని హాస్పటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ బుధవారం ఆయన పరామర్శించి యోగక్షేమాలు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎస్వీఎస్ అప్పలరాజు, కందుల చిట్టిబాబు, పోతుల మోహనరావు, కందుల బాబ్జి, పాలచర్ల సత్యనారాయణ, కంటిపూడి సత్యనారాయణ, కంటిపూడి రామారావు, కంటే సురేంద్ర,, ఉండవల్లి వరప్రసాద్, కందుల విజయ్, కందుల వినయ్, కంటే రాజు, కందుల చౌదరి, కురుకూరి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య ఫోరెన్సిక్ కళాశాల విద్యార్థుల ఇండియా బుక్ ఆఫ్ రికార్డు




**గండేపల్లి, పెన్ పవర్, జూలై 31:** సూరంపాలెం, ఆదిత్య డిగ్రీ %డ% పీజీ కళాశాల, ఫోరెన్సిక్ సైన్స్ విభాగం లోని విద్యార్థులు ఒక గంటలో 1,037 ఫోరెన్సిక్ శాస్త్రీయ పద్ధతులను అనుసరించి వేలిముద్రలు సేకరించడం ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో సరి కొత్త రికార్డును సృష్టించారు. ఈ రికార్డు సాధన ద్వారా ఫోరెన్సిక్ శాస్త్రీయ పద్ధతులు మరియు కళాశాల యొక్క శ్రేయస్సు మరియు నావిన్యతకు అంకితం అని తేలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెంట్రల్ టొబాకో రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, రాజమండ్రి నుండి డా. కె . సరళ మరియు సి ఐ డి, ఫింగర్ ప్రింట్ బ్యూరో, కాకినాడ నుండి సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ . ప్రశాంతి పాల్గొని విద్యార్థుల ఫోరెన్సిక్ శాస్త్రీయ పద్దులతులద్వారా వేలిముద్రలను తీసుకోవడంను పరీక్షించారు అదేవిధంగా కళాశాల ఫోరెన్సిక్ విభాగం కు సంబందించిన మాసపత్రిక ను విడుదల చేసారు అని కళాశాల ప్రిన్సిపాల్ విలాస్ అనిల్ చవాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు అధ్యాపకులు కలిసి పనిచేసి ఈ ప్రముఖ విజయాన్ని సాధించారు అని ఆదిత్య విద్యాసంస్థల అధిపతి డా. నల్లమిల్లి శేషారెడ్డి, డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి, డా సుగుణ రెడ్డి కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులను అభినందించారు.

# ఎన్టీఆర్ బీచ్ కు పూర్వ వైభవం తెస్తాం


- రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ.పెన్ పవర్ జులై 31 :**గత వైసిపి పాలనలో నిర్లక్ష్యానికి గురి అయిన ఎన్టీఆర్ బీచ్ కు పునర్ వైభవం తీసుకువస్తామని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు

కాకినాడ రూరల్ మండలం సూర్యారావు పేట నందు గల ఎన్టీఆర్ బీచ్ ను గతంలో వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల ఆ బీచ్ శిధిలావస్థకు చేరడంతో కాకినాడ రూరల్ నియోజకవర్గం శాసన సభ్యులు పంతం నానాజీ బీచ్ ను పరిశీలించారు. కాకినాడ పరిసర ప్రాంతాల వారు ఎంతో ఆహ్లాదంగా ఉల్లాసంగా గడిపే ఎన్టీఆర్ బీచ్ లో సౌకర్యాలు కల్పించడంలో వైసిపి నిర్లక్ష్యం వహించడంతో ఈ బీచ్ అస్తవ్యస్తంగా మారిందని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి ఈ ఎన్టీఆర్ బీచ్ ను పూర్వ వైభవం తెస్తానని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది.

## పిఎంపీ కార్యదర్శిగా రవి కుమార్.



**మండపేట. పెన్ పవర్. జులై 31:** పీఎంపీల సమావేశం కమ్యూనిటీ పారా మెడిక్స్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పియంపి అసోసియేషన్) మండపేట సర్వసభ్యసమావేశం మండల అధ్యక్షులు కోన సత్యనారాయణ అధ్యక్షత న మండపేట సూర్య గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో మండల కార్యదర్శిగా యిరవాడ రవికుమార్,సహాయ కార్యదర్శిగా పెదపాటి విష్ణులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి పూర్వపు కార్యదర్శి మారిశెట్టి సత్యనారాయణ ఎకౌంటు బుక్స్, భాధ్యతలు అద్యక్షులు కోన సత్యనారాయణ సమక్షంలో అప్పజెప్పారు. రాబోయే రోజుల్లో అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్బహించే,ఉచిత మెడికల్ క్యాంపులకు,సభ్యులకు సహాయసహకారాలు అందించాలని కోరారు. ఇప్పటివరకు అసోసియేషన్ కు గత 7 సంవత్సరాలు సేవలందించిన మారిశెట్టి సత్యనారాయణకు చిరు సత్కారం చేసారు. అనంతరం సాయి తేజస్వీ ఆర్థోపెడిక్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ క్రాంతిఎం ఎస్ ఆర్థో, డాక్టర్ సాయి తేజస్వని (బిపిటి) పిజియోథెరపీ పాల్గొని ఎముకలసాంద్రత,కీళ్లనొప్పులు,తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం సభ్యులు వీరిరువుర్ని సత్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బి వి రమణ,మండల కోశాదికారి వానపల్లి కనకరాజు,ఈసీ సబ్యులు యిరవాడ ఏడుకొండలు, రహిమాన్,మేకా రామకృష్ణ, పియంపి సభ్యలు పాల్గొన్నారు.

## ఏడీబీ రోడ్డుపై ప్రయాణం టెర్రర్ - బోల్తాపడిన లారీ,ఆగిన ఆర్టీసీ,గుంతలో కూరుకున్న కారు .





**రంగంపేట,పెన్ పవర్, జులై 31:** ఉభయగోదావరి జిల్లాలను కలిపి ప్రధాన రహదారి ఏడీబీ రోడ్ దారుణంగా ఉంది. వెంకన్నపేట నుండి వడిశలేరు వరకు ఏడిబి రోడ్డుపై ప్రయాణించడానికి వాహన దారులు హడలి పోతున్నారు. ప్రస్తుతం వానాకాలం కావడంతో సుమారు నెలగా కురుస్తున్న వర్షాలకు రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వాహనదారులు రాకపోకలు లో నరకం చూస్తున్నారు. రోడ్లపై ప్రమాదాలు జరుగుతూ వాహనచోదకులు గాయాలపాలవుతున్నారు. ఏడిబి రోడ్డుపై ఈనెల 27న ఎస్టి రాజపురం వద్ద లోడ్ లారీ బోల్తా పడింది. అదే ప్రదేశంలో బుధవారం కాకినాడ నుండి బయలుదేరి ముంబై వెళుతున్న భారీ వాహనం బోల్తా పడింది. అక్కడినుంచి కొద్ది దూరంలోనే ఆర్టీసీ బస్సు పెద్ద గుంతలో దిగడంతో బస్సు ఛాసిస్ రోడ్డుపై అనటంతో బస్ కదాలలేక ఆగిపోయింది. తరచు కారులు బురద గుంతల్లో దిగబడుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు గుంతలలో పడి గాయాలలు పాలవుతున్నారు. ప్రయాణికులు ఇన్ని ఇబ్బందులు పడినా అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రయాణికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## క్వారీ బంటాలో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతదేహం లభ్యం.



**ఏలేశ్వరం, పెన్ పవర్, జులై 31:** క్వారీ బంటాలో అనుమానాస్పద పరిస్థితుల్లో గజ్జి అప్పన్న (60) మృతదేహం ఉండడాన్ని గుర్తించినట్లు ఏలేశ్వరం పోలీసులు బుధవారం తెలిపారు. మండలంలోని సి రాయవరం గ్రామంలో ఏలేరు లెఫ్ట్ కెనాల్ పక్కనే ఉన్న క్వారీ నీటి కుంటలో అనుమానాస్పద మృతదేహం లభ్యమయింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ప్రత్తిపాడు సిఐ కే శేఖర్ బాబు, అన్నవరం ఎస్ ఐ ఎం కిషోర్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ మేరకు వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సి.రాయవరం గ్రామానికి చెందిన మార్కండేయ పురంలో నివాసముంటున్న మృతుడు గజ్జి అప్పన్న (60)గా గుర్తించామన్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృత్యునికి భార్య గజ్జి అనంతలక్ష్మి,ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారన్నారు. మృతుడి నుదుటిపై మెడపై గాయాలతో నీటి గుంటలో పడి ఉండడం స్థానికులు చూసి పోలీసువారికి సమాచారం తెలిపారు అన్నారు. సంబంధిత కుటుంబీకులను వివరాలు అడగగా వారు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామన్నారు. ఏలేశ్వరం పోలీసు రైటర్ బర్రె మాణిక్యం కేసు నమోదు చేసే దర్యాప్తు చేపట్టారు.

## యూనివర్సిటీ అభివృద్ధికి సహకారం అందించాలి





### ఇన్చార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్ . మురళీకృష్ణ

**కాకినాడ.పెన్ పవర్ జులై 31 :**జెఎన్టియుకె యూనివర్సిటీలో నూతనంగా నియమితులైన ఇన్చార్జి డైరెక్టర్లు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇన్చార్జి డైరెక్టర్ ,అకడమిక్ ప్లానింగ్ ( డిఏపి ) గా బాధ్యతలు చేపట్టిన ప్రొ .బి.బాలకృష్ణ ,ఇన్చార్జి డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్ ( డిఇ ) గా బాధ్యతలు చేపట్టిన ప్రొ.జి.పద్మజారాణి , ఫారన్ యూనివర్శిటీస్ రిలేషన్స్ ( ఎఫ్ యుఆర్ ) ఇన్చార్జి డైరెక్టర్ బాధ్యతలు చేపట్టిన ప్రొ.ఏ. స్వర్ణకుమారి,ఐక్యూఏసి ఇన్చార్జి డైరెక్టర్ ప్రొ.ఎంహెచ్ఎం.కృష్ణప్రసాద్ , ఫార్మశీ కోర్సుల ఇన్చార్జి స్పెషల్ ఆఫీసర్ ప్రొ.కె. పద్మప్రియలను ఇన్చార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్ . మురళీకృష్ణ,రెక్టార్ ప్రొ . కెవి.రమణ,ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్ ,ఓఎస్ఓ ప్రొ.డి.కోటేశ్వరరావు,ఐఎస్ డైరెక్టర్ ప్రొ.ఏ.గోపాలకృష్ణ ,యూనివర్శిటీ అధికారులు,విభాగాధిపతులు, టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్.మురళీకృష్ణ మాట్లాడుతూ. ఇన్చార్జి డైరెక్టర్లుగా బాధ్యతలు స్వీకరించిన ప్రొ.బి . బాలకృష్ణ , ప్రొ.జి.పద్మజారాణీ , ప్రొ.ఏ. స్వర్ణకుమారి ,ప్రొ . ఎంహెచ్ఎం.కృష్ణప్రసాద్ , ప్రొ.కె.పద్మప్రియలకు శుభాకాంక్షలు తెలియజేసి యూనివర్శిటీ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలన్నారు. తమకు కేటాయించిన విభాగాలపై అవగాహన ఏర్పర్చుకుని తక్షణం చేపట్టాల్సిన కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ . కె.వి. రమణ ,ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి. రవీంద్రనాథ్ , ఓఎస్డ్ ప్రొ.డి.కోటేశ్వరరావు ,ఇఎస్టి డైరెక్టర్ ప్రొ.ఏ. గోపాలకృష్ణ , డైరెక్టర్లు , స్పెషల్ ఆఫీసర్లు , ప్రిన్సిపాల్ , వైస్ ప్రిన్సిపాల్స్ , టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## శ్రీహరి దర్శనం ప్రతి భక్తునికి సౌకర్యవంతంగా జరగాలి

- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



**ఆత్రేయపురం పెన్ పవర్ జులై 31 :** కోనసీమ తిరుమల తిరుపతి గా ప్రసిద్ధిగాంచిన శ్రీ ఏడువారాల చందన వెంకటేశ్వర స్వామి ఆలయం,ఈ ఆలయానికి వివిధ ప్రాంతాల నుండి వేలాది గా భక్తులు తరలివస్తున్నారు. వాడపల్లి వెంకన్న దర్శనానికి వచ్చిన ప్రతి భక్తునకు సౌకర్యవంతమైన దర్శనాన్ని కల్పించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం సాయంత్రం ఆలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయానికి వచ్చిన ప్రతి భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం జరగాలని వచ్చిన భక్తులు తిరిగి వెళ్లే టప్పుడు ఆనందంగా వెళ్లాలని అయన అన్నారు. అనంతరం ఆలయ ఈవో డిసి భూపతి రాజు కిషోర్ కుమార్, స్థానిక నాయకులతో కలిసి గోశాల, వాహన పార్కింగ్ ప్రదేశం, క్యూ లైన్లు, అన్న సంతర్పణ ప్రాంతాలను పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం చేపట్టి పలు అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బందితో విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం శ్రీవారిని దర్శించుకుని ఆశీర్వచనాలు పొందారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, ముదునూరి వెంకటరాజు, కరుటూరి నరసింహారావు, ముళ్ళపూడి భాస్కరరావు, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు

## ఉద్యోగ విరమణ చేసిన పోలీసు అధికారులు సిబ్బందిని సత్కరించిన ఎస్పీ



**కాకినాడ పెన్ పవర్ జులై 31:**ఉద్యోగ విరమణ చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఘనంగా సత్కరించారు. జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘ ఉద్యోగ విధులు నిర్వహించి రిటైర్ అయిన ఇద్దరు ఎస్.ఐలు,నలుగురు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఆత్మీయ సత్కారం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుండి రావాల్సిన ఉద్యోగ విరమణ ప్రయోజనాలను అతి త్వరగా ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలనా అధికారిని ఎస్పీ ఆదేశించారు. పదవీ విరమణ చేసిన అధికారుల భవిష్యత్తు జీవితం ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాలతో, ఐశ్వర్య ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో చిరకాలం జీవించాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ పరిపాలన ఎం జె వి భాస్కర రావు, అడిషనల్ ఎస్పీ సెబ్ శ్రీలక్ష్మి, పోలీస్ అధికారులు, సిబ్బంది ఉద్యోగ విరమణ చేసిన సిబ్బంది కుటుంబ సభ్యులు వున్నారు.

## పింఛన్లు పంపిణీకి 96 మంది సచివాలయ సిబ్బంది

**వై రామవరం, పెన్ పవర్,జులై 31 :** మండలంలో పింఛన్లు పంపిణీకి 26 మంది సచివాలయ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో కే. బాపన్న దొర తెలిపారు.

ఆగస్టు ఒకటవ తేదీన ఉదయం 6 గంటల నుండి పింఛన్ల పంపిణీ కార్యక్రమం, ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయాలన్నారు. మండలంలో ఆగస్టు నెలలో 3,337 మంది పింఛన్దారులకు 1,35,25,500 రూపాయలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మండలంలో ఉన్న అందరూ పంచాయతీ కార్యదర్శులు పించనుల పంపిణీ కార్యక్రమం ప్రతి గంట గంటకు సింక్ చేయాలన్నారు. మొదటి రోజే 99 శాతం పింఛన్లను పంపిణీ చేయాలని, సాంకేతిక కారణాలతో పంపిణీలో ఆటంకాలు ఏర్పడితే రెండో రోజున ఖచ్చితంగా పంపిణీ చేయాలన్నారు. మొదటి రోజు పెన్షన్ల పంపిణీ పై అన్ని గ్రామాల్లోప్రెస్, సోషల్ మీడియా, బీట్ అఫ్ టామ్ టామ్,బహిరంగ ప్రదేశాలు ఆడియో రికార్డింగ్ ప్లే చేయాలి అన్నారు. రెండవ తేదీ తర్వాతనే మిగిలిన పింఛన్లను సెర్ప్ కు తిరిగి చెల్లించాలన్నారు. పింఛన్లు పంపిణీ చేయకపోవడానికి గల కారణాలను ఐదో తేదీ లేదా అంతకుముందు ఆన్లైన్లో పొందుపరచాలన్నారు. పింఛన్ల పంపిణీ పరిశీలనకు పదిమంది మండల స్థాయి అధికారులను నియమించడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు.

## స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు ఎన్నికలు



**రంగంపేట, పెన్ పవర్, జులై 31:** ప్రభుత్వ పాఠశాలలో మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ఆగస్టు 8న నిర్వహిస్తామని ఎంఈవో కె.శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. 2021 ఏర్పాటు చేసిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలకు పదవీకాలం పూర్తి అయిందన్నారు . అయితే 2024-25 పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ కమిటీ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆగస్టు 8న ఈ కమిటీలకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు 34, మండల ప్రాథమిక ఉన్నత పాఠశాలలు 4, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలు 10 మొత్తం 48 ప్రభుత్వ పాఠశాలలో మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు జరిగిందని ఆయన తెలిపారు. ఆగస్టు 1 నుండి ఎనిమిది వరకు ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుందని అప్పటివరకు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వ్యవహరిస్తారని ఎంఈవో కె.శ్రీనివాసరావు తెలిపారు.

## వరద బాధితులకు కాయగూరలు పంపిణీ.



**అమలాపురం రూరల్, పెన్ పవర్, జులై 31:**బుధవారం అమలాపురం నియోజకవర్గం అమలాపురం రూరల్ మండలం సాకుర్రు గ్రామంలో వరద ముంపు ప్రాంతాల వారికి ప్రభుత్వం నుండి నిత్యావసర సరుకులు అయిన ఉల్లిపాయలు,బంగాళాదుంపలు 25 కేజీల బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ గుత్తుల చిరంజీవి,మాజీ సర్పంచ్ చోల్లంగి సాయిబాబా బూత్ అధ్యక్షులు ముత్తాబత్తుల రమణ గ్రామ కమిటీ అధ్యక్షులు బండారు వెంకన్న గ్రామ కమిటీ సెక్రటరీ పొలమూరి వెంకటేశ్వరరావు, వార్డ్ మెంబర్ పొలమూరి నాగేశ్వరరావు, గిడ్డి సుధాకర్, బూల శ్రీను, పొలమూరి సత్యనారాయణ పంచాయతీ రెవెన్యూ అధికారి పాల్గొన్నారు.


## ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి కృషి.

ఆర్జేడి ఐ శారద.



**ఆలమూరు, పెన్ పవర్, జులై 31:**ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న రెండు అధ్యాపకుల పోస్టులు వెంటనే భర్తీ అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఇంటర్మీడియట్ జోన్ 1, 2 రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఐ శారద తెలిపారు. బుధవారం ఆమె కళాశాలను సందర్శించారు. విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకాలను అందించారు. కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ తో పాటు కళాశాలలో నెలకొని ఉన్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆలమూరు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గారపాటి త్రిమూర్తులు, గుణ్ణం వీర్రాజులు ఆర్జేడికి వినతి పత్రం అందజేశారు. కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ కృష్ణ, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## మలకపల్లిలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం




**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 31:**మండలంలోని మలకపల్లి గ్రామంలో మలకపల్లి సెక్టార్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం గవర్నమెంట్ హై స్కూల్లో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ సూపర్వైజర్ భానుమతి కార్యక్రమంలో పలు విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, స్కూల్ హెచ్ఎం, ఏఎన్ఎం కృష్ణవేణి, ఎమ్మెస్ కే.వినీత, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా సిబ్బంది, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాస్, స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకార సంఘాల ప్రతినిధులతో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించిన. జాయింట్ కలెక్టర్ టి నిషాంతి.





**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,జులై 31**: తీరప్రాం తాల్లోని మత్స్యకార సంఘాలు, స్థానిక వర్గాలకు జీవనోపాధి భద్రత తో పాటు, సముద్రతీర ప్రాంతాల ప్రత్యేక పర్యావరణాన్ని పదిల పరచి రక్షించి సహజ ప్రమాదాలను పరిగణనలోకి తీసుకొని 2011 సి ఆర్ జెడ్ కంటే మెరుగ్గా కేంద్రం 2019 సి ఆర్ జెడ్ ను సవరిం చిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి పేర్కొన్నారు బుధవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్ నందు 2019 కోస్తా జోన్ మేనే జ్మెంట్ ప్లాన్ ముసాయి దాపై. (సి ఆర్ జెడ్) ప్రజా ప్రాయసేకరణ ప్రక్రియ తీర ప్రాంత మత్స్యకార సంఘాల ప్రతినిధులతో నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ 2011 సి ఆర్ జెడ్ కన్నా 2019 లో సవరించిన సి ఆర్ జెడ్ ప్రతిపాదనలు శాస్త్రీయ సూత్రాల ఆధారంగా స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తూ ప్రమాదాలు, గ్లోబల్ వార్మింగ్ కారణంగా సముద్ర మట్టం పెరుగుదల అదుపు చేయడం ఈ ముసాయిదా నోటిఫికేషన్ యొక్క లక్ష్యమన్నారు. పర్యావరణం, అటవీ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, 2011 సి ఆర్ జె స్థానంలో 2019 ను సవరించి ప్రవేశపెట్టిందన్నారు. సముద్రపు అలల సమయం లో అత్యధిక నీటి లైన్ చేరుకునే భూమిపై ఉన్న లైన్, నిర్దేశించిన విధానాలకు అను గుణంగా నేషనల్ సెంటర్ ఫర్ సస్టైనబుల్ కోస్టల్ మెనేజ్ మెంట్ ద్వారా గుర్తించ బడిందన్నారు. ప్రస్తుతం కోస్టల్ రెగ్యులేటరీ జోన్ పరిమితి 50 మీటర్లు వరకు నిర్ధారించారన్నారు. 2011 సిఆర్జెడ్ కంటే 2019లో సవరించిన సి ఆర్ జెడ్ లో పర్యావరణ, కాలుష్య నియంత్రణ పర్యాటకపరంగా మత్స్య సంపద, బహుముఖ ప్రయోజనాలు కల్పించడం జరిగిం దన్నారు. ఈ సందర్భంగా పలువురు మత్స్యకార సంఘాలు ప్రతినిధులు బిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ 2019 సి ఆర్ జెడ్ ప్రతిపాదనలలో మార్పులు చేయా లని కోస్టల్ జోన్ పరిధిని 500 మీటర్ల వరకు విస్తరించాలని, పర్యా వరణపరంగా స్థానికంగా చమురు సంస్థలు చమురు సహజవాయు వుల నిక్షేపాల సంపదను ఇతర దేశాలకు తరలిస్తూ పర్యావరణానికి తీరని ముప్పు కలుగజేస్తున్నారని ప్లాస్టిక్ వినియోగం కాలుష్యం విపరీతంగా పెరిగిపోయి మత్స్య సంపదకు జీవరాశులు మనుగడకు తీవ్రంగా నష్టం వాటిల్లు తుందని వీటన్నిటిని నివారించాలని వారు ముక్తకంఠంతో కోరారు. ఈ సందర్భంగా మత్స్యకార సంఘాల ప్రతినిధులు పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతు లను పెద్ద ఎత్తున సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వా హక ఇంజనీర్ సందీప్ రెడ్డి మత్స్య శాఖ అధికారి శ్రీనివాసరావు తదిత రులు పాల్గొన్నారు

## ప్రతి పాఠశాల నుండి ఇన్స్పైర్ నామినేషన్లు నమోదు చెయ్యాలి

- పి.రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి



**కాకినాడ.పెన్ పవర్ జులై 31 :**ప్రతి పాఠశాల నుంచి ఇన్స్పైర్ నామినేషన్లు నమోదు చేయ్యలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ అన్నారు.బుధవారం కాకినాడ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఇన్స్పైర్ నామినేషన్స్ సంబంధించిన గోడ పత్రికను జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్..ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల నుండి తప్పనిసరిగా నామినేషన్స్ పంపించాలని తెలిపారు. ఈ నామినేషన్ ప్రక్రియ జులై 1 నుండి ప్రారంభమైందని సెప్టెంబర్ 15 న ముగుస్తుందని తెలియజేశారు.ఈ సంవత్సరం 2024 కి సంబంధించి కొత్త జిల్లాల ప్రాతిపదికన నామినేషన్స్ స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఉన్నత పాఠశాల నుంచి 5 నామినేషన్ల చొప్పున ప్రాథమిక ఉన్నత పాఠశాల నుంచి ఆరవ తరగతి వరకు గరిష్ట పై తరగతి వరకు ఎన్ని తరగతులు ఉంటే అన్ని నామినేషన్స్ సమర్పించాలని తెలియజేశారు. జిల్లా సైన్స్ అధికారి ఎమ్.శ్రీనివాస్ వినిల్ మాట్లడుతు ఇన్స్పైర్ మనక్ యాప్ ద్వారా నామినేషన్స్ చాలా సులభంగా సమర్పించవచ్చుని పిలుపునిచ్చారు.మన జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో నామినేషన్ నమోదు చేయాలని తెలిపారు. నామినేషన్ సమర్పించదలచిన వారు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరణ కనీసం వంద పదాలు కలిగి ఉండాలని, విద్యార్థి ఫోటో ప్రాజెక్ట్ ఫ్లో చార్ట్ వీలైతే వీడియో ఉండాలి. సరైన ఫోన్ నెంబర్ ఇమెయిల్ ఐడి కలిగి ఉండాలని అన్నారు.విద్యార్థి యొక్క బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ చేయబడిందో లేదో నిర్ధారించుకోవాలని తెలిపారు. వీలైనంతవరకు వ్యక్తిగత బ్యాంకు ఖాతా ఉండేలా చూసుకోవాలి

అన్ని వివరాలను జాగ్రత్తగా అప్లోడ్ చేయాలి లేనిచో బ్యాంకు ఖాతాలో డబ్బు జమ అవ్వదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకులు నాగేశ్వరరావు,జిల్లా జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, కోనసీమ జిల్లా సైన్స్ అధికారి జి.వి.ఎస్ సుబ్రహ్మణ్యం,భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు చింత నారాయణ మూర్తి, యు.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ జిజిహెచ్ లో"సూపర్ రిఫ్రాక్టరీ ఎపిలెప్సీ" కి అరుదైన వైద్యం

సమన్వయంతో పనిచేసి రోగి ప్రాణాలు కాపాడిన వైద్యులు



**కాకినాడ.పెన్ పవర్ జులై 31 :**అంతర్వేది బుట్టాయిగూడెం కు చెందిన ఒక రోగి జ్వరం బారిన పడి ఫిట్స్ రావడంతో రాజమండ్రి కార్పొరేట్ ఆసుపత్రి లో చేరిపించిన్నారు, అక్కడ ఫిట్స్ తగ్గకపోవడంతో వెంటిలేటర్ అమర్చి లక్షలు ఖర్చు పెట్టి వైద్యం అందించిన ఫలితం లేకపోవడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డా. లావణ్య కుమారి పర్యవేక్షణలో, న్యూరాలజీ విభాగంలో చేర్చి న్యూరాలజీ అసోసియేట్ , ఇంచార్జ్ హెచ్ఓడి డా. ఎస్.ఎమ్. షరీఫ్ డా. రవి తేజ, సిబ్బంది జబ్బు నిర్ధారించి " పోస్ట్ వైరల్ సూపర్ రెఫ్రాక్టరీ స్టేటస్ ఎపిలెప్టికస్" గా గుర్తించి ఖరీదైన ఐవి ఐజి(ఇంట్రావెనస్ ఇమ్మునోగ్లోబలిన్ ) వైద్యం ప్రభుత్వ ఆరోగ్య శ్రీ సహకారంతో అందించడం జరిగింది. రోగి ఒక వారం లో వెంటిలేటర్ నుండి చక్కగా కోలుకొని డిశ్చార్జ్ అయ్యింది.రోగి తల్లిదండ్రులు సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారికి,న్యూరాలజీ విభాగానికి,అదేవిధంగా

ఆర్.ఐ.సి.యూలో వెంటిలేటర్ కేర్ చక్కగా తీసుకొన్న అనస్థిషియా సిబ్బంది, సమన్వయంతో పని చేసి రోగికి ప్రాణం పోసిన వైద్యులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## డ్వాక్రా యానిమేటర్ విధుల నుంచి తొలగింపు.



**ఆలమూరు, పెన్ పవర్, జూలై 31:**ఉన్నతినిధుల గోల్మాల్ అంశంలో ఆలమూరు వన్ యానిమేటర్ శిరోమణిని విధుల నుంచి తొలగిస్తూ ఆలమూరు గ్రామ సమాఖ్య సమావేశం లో ఏకగ్రీవ తీర్మానం చేశారు. సంఘాల నిధులను దారి మళ్లించినట్లు శిరోమణి పై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో జిల్లా అధికారులు గతంలో జరిపిన విచారణలో రూ. 3.75 లక్షల నిధులు గోల్మాల్ జరిగినట్లు గుర్తించారు .అప్పట్లో ఆమె ఈ నిధులను తిరిగి చెల్లించడానికి అంగీకరించారు. పీడీ, డీఆర్డీఏ ఆదేశాల మేరకు ఏపీఎం ధనరాజు, సీసీ కె. భీమరాజు, మండల మహిళా సమాఖ్య సెక్రటరీ వారా దుర్గాదేవి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు వంటిపల్లి సతీష్,ఈదల నల్లబాబు, మానేపల్లి శ్రీనివాస్ తదితరుల సమక్షంలో బుధవారం గ్రామ సమాఖ్య అత్యవసర సమావేశం నిర్వహించి నిధులు గోల్మాల్ చేసిన యానిమేటర్ శిరోమణిని తొలగించాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు .గ్రామ సమాఖ్య తీర్మానం మేరకు శిరోమణిని విధుల నుంచి తొలగిస్తున్నట్లు ఏపీఎం ధనరాజు తెలిపారు.దుర్వినియోగం చేసిన నిధులను అక్టోబర్ నెలలోపు చెల్లిస్తానని శిరోమణి లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారని, గడువు లోపు చెల్లించని ఎడల ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏపీఎం తెలిపారు.

## కమిషనర్ ను కలిసిన ఎమ్మెల్యేలు



నియోజకవర్గాల అభివృద్ధి పై చర్చ



**కాకినాడ.పెన్ పవర్ జులై 31** :కాకినాడ సిటీ,రూరల్ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), పంతం నానాజీ బుధవారం నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవలే కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆమెను నగరపాలక సంస్థ కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు ఎమ్మెల్యేలూ తమ నియోజకవర్గం పరిధిలోని పలు అభివృద్ధి అంశాలు, సమస్యలపై కమిషనర్ తో చర్చించారు. వీరి వెంట ఆయా నియోజకవర్గాల నాయకులు ఉన్నారు.

## పంచాయతీ కార్యదర్శి రఫీకి సత్కారం



**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 31:**పోచవరం పంచాయతీలో కార్యదర్శి(గ్రేడ్-5)గా కవిధులు నిర్వహిస్తున్న ఎస్.ఎం.రఫీ కొయ్యలగూడెం మండలం, నరసన్నపాలెం పంచాయతీ కార్యదర్శి(డిడిఓ)గా ప్రమోషన్ పై బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాకర్ల హేమలత, వైఎస్సార్సీపి మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి రామలక్ష్మి, పలు సచివాలయాల కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది రఫీకి అభినందన సభ ఏర్పాటు చేసి, ఘనంగా సత్కరించారు. గ్రామస్తులు కూడా ఆయన సేవలను అభినందించారు.

## ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 31:**ప్రభుత్వంలో నిధుల కొరత కారణంగా గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి ప్రజలందరూ సహకరిం చాలని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన ప్రసంగించారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం పంచాయతీలు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, 14వ ఆర్థిక సంఘం నిధులు దారి మళ్లించడం గ్రామ పంచాయతీల పాలిట శాపమైందన్నారు. పంచాయతీలో నిధులు లేక కనీస సౌకర్యాలు కల్పించలేక గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు దిష్టిబొమ్మలుగా మార్చిన ఘనత జగన్ ప్రభుత్వానికి దక్కుతుందని విమర్శిం చారు. పార్టీలతో సంబంధం లేకుండా గ్రామాభివృద్ధికి ఎవరు ముందుకు వచ్చిన ప్రజలందరును భాగస్వాములను చేసి తాను కూడా భాగస్వామిని అవుతానని తెలిపారు. సొంత నిధులతో కొంతైనా అభివృద్ధి చేద్దామని తనకు సహకరించాలని ప్రజాప్రతినిధులను కోరారు. అధికారులందరూ కనీస అవసరాలు అయిన తాగునీరు, రోడ్లు వంటి అంశాలపై ముందు దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు తమ సమస్యలను వివరించగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తాను శాసనసభ్యుడునైన తర్వాత అందరూ మంత్రుల చుట్టూ తిరిగితే తాను మాత్రం అధికారుల చుట్టూ తిరిగి ఇప్పటికే 20 కోట్ల వరకు నిధులు మంజూరు చేయించానని తెలిపారు. హౌసింగ్ అధికారులపై ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వంలో మండలంలో ఏర్పాటు చేసిన 26 లేఅవుట్లలో జగనన్న కాలనీల పేరుతో స్థలాలు అందించి కనీస సౌకర్యాలను కల్పించకుండా ఏం చేశారని ఆయన నిలదీశారు. అధికారులందరూ స్వలాభం చూసుకోకుండా పనిచేయాలంటే ఇక్కడ పని చేయవచ్చునని లేదంటే ఇక్కడి నుంచి వెళ్ళిపోవచ్చు అని అన్నారు. ఎస్ ఈ బి డిపార్ట్మెంట్ ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. గంజాయి విచ్చలవిడిగా లభ్యమవుతున్న నేపథ్యంలో కేసులు నమోదు చేసి చేతులు దులుపుపోకుండా పూర్తిస్థాయి విచారణ జరిపి అమ్మిన వారిని గుర్తించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీ అలసత్వం వల్ల యువకుల ప్రాణాలు సైతం బలవుతున్నాయని దీనికి పెంటపాడు లో జరిగిన ప్రమాదమే ఉదాహరణగా చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి హైమావతి, ఇన్చార్జి ఎమ్మార్వో యూ వెంకటేశ్వర్లు, ఎండిఓ బాలాజీ, జడ్పిటిసి ఉప్పులూరు వరలక్ష్మి, ఎంఈఓ ఎం శ్రీనివాస్ ఏవో పార్థసారథి, ఎలక్ట్రికల్ ఏఈ పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వంట వస్తువులు పంపిణీ చేసిన ఎస్ కె వై ఫౌండేషన్ ....



**అమలాపురం రూరల్, పెన్ పవర్, జూలై 31:**బుధవారం అమలాపురం రూరల్ మండలం జనుపల్లి పంచాయతీ పాలక వర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ కె వై ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్లా అజయ్, అడపా ప్రకాష్ మరియు ఫౌండేషన్ సభ్యులు హాజరయ్యారు.ఫౌండేషన్ తరపున పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కొరకు తొమ్మిది వేల రూపాయలతో 30 స్టీలు కంచాలు, మిక్సీ మరియు కుక్కర్లు అందచేశారు. విద్యార్థుల కొరకు భవిష్యత్తులో మరింత తోడ్పాటుని అందిస్తామని వారు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, తల్లితండ్రులు ఫౌండేషన్ సేవలను అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ వార్డు మెంబర్ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా పొలిశెట్టి ఏసురత్నం విద్యార్థులకు మిఠాయిలు, స్నాక్స్ పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో బాణాల వెంకటేశ్వరావు,ఎంపీటీసీ పొలిశెట్టి చిన్న, మెంబెర్ కర్రీ లక్ష్మిదుర్గ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు తక్షణమే అమలు చేయాలి ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్.

**అల్లవరం,పెన్ పవర్,జులై 31.**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. అమలు కాని హామీలను ఎన్నికల సమయంలో వాగ్దానం చేసి తీరా అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయడానికి భయమేస్తుంది అనటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ప్రజలకు ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని అన్నారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో జూన్ మొదటి వారంలోని విద్యార్థుల తల్లుల ఖాతాలో అమ్మబడి పథకం పడేదని మరియు రైతు భరోసా, విద్యా దీవెన,విద్యా వసతి దీవెన, మత్స్యకార భరోసా వంటి పథకాలను ప్రతీ సంవత్సరం ప్రతి నెలలో పథకాల క్యాలెండర్ విడుదల చేసి క్రమం తప్పకుండా అమలుపరిచేవారని, కానీ చంద్రబాబు ఈ పథకాలను ఎత్తివేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. 2014-19 సంవత్సరంలో చంద్రబాబు దిగిపోయే సమయానికి ప్రభుత్వ ఖజానాలో కేవలం 100 కోట్లు నిల్వ ఉంచారని, కానీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దిగిపోయే సమయానికి ప్రభుత్వ ఖాతాలో 7,000 కోట్ల రూపాయలు నిలువ ఉండి, కేంద్రం నుండి 5600 కోట్లు నిధులు మంజూరైనవని తెలియజేశారు. దాదాపుగా 13 వేల కోట్ల రూపాయలు ఖజానాలో ఉండి కూడా ఇంతవరకు ఏ సంక్షేమ పథకము అమలు చేయలేదని, అమలు కాని హామీలని చంద్రబాబు నాయుడుకు తెలిసి కూడా ప్రజలను నమ్మించి మోసం చేశారని ప్రజలు మీ సూపర్ సిక్స్ పథకాలకు భ్రమ పడి ఓట్లు వేసి మిమ్మల్ని అత్యధిక సీట్లతో నెగ్గిస్తే మీరు అసెంబ్లీ సాక్షిగా ఈ సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడానికి భయమేస్తుందని చెప్పడం విడ్డూరంగా ఉందని, ఇది మీ మోసపూరిత వ్యక్తిత్వానికి నిదర్శనమని తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరానికి తక్షణమే మీరిచ్చిన తల్లికి వందనం పథకం ప్రతి కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు.



# తోకలంకకు శాశ్వత మార్గానికి చర్యలు చేపట్టండి.





● ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

**ఆలమూరు, పెన్ పవర్, జూలై 31:**తోకలంక, మూలస్థాన అగ్రహారంకు శాశ్వత మార్గానికి చర్యలు చేపట్టాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఇంజనీరింగ్ శాఖ అధికారులకు ఆదేశించారు. ప్రతి ఏడాది గోదావరికి వచ్చే వరదలతో ఈ రోడ్డుకు శాశ్వత పరిష్కారం కోసం కోతకు గురైన మార్గాన్ని స్థానిక నాయకులు, రైతులతో కలిసి వెళ్లి బుధవారం పరిశీలించారు. ఇది రావులపాలెం మండలంలోని ఊబలంక శివారు గ్రామమైన తోకలంక 15 కిలోమీటర్ల దూరంలోను, అలాగే మండలంలోని మూలస్థాన అగ్రహారం కు 3 మూడు కిలోమీటర్ల దూరంలోను ఉందన్నారు. ప్రజలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతున్నాయని, వరద ప్రవాహానికి మూలస్థాన అగ్రహారం ఏటుగట్టు నుండి ఆ గ్రామానికి వెళ్లే రోడ్డు కోతకు గురై ఆ గ్రామ ప్రజలతోపాటు రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులతో ఎమ్మెల్యే అన్నారు లంకలో పండే పంట ఉత్పత్తులను పడవల ద్వారా తీసుకొస్తున్న రైతుల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం గ్రామానికి వెళ్లే ప్రజలకు, పంట పొలాలకు వెళ్లే రైతులకు పడవల ద్వారానే రాకపోకలు సాగిస్తున్నారన్నారు. గోదావరి తగ్గుముఖం పట్టినా మరో 20 రోజులు పాటు ఇలాగే ఉంటుందని రైతులు అన్నారు. అలాగే ఈ రోడ్డు సుమారు 12 అడుగులు లోతుల్లోకి కోతకు గురైందని స్థానికులు ఎమ్మెల్యే దఅష్టికి తీసుకువెళ్లారు. ఈ మార్గం శాశ్వత పరిష్కారానికి అయ్యే ఖర్చులపై నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బోడపాటి మారుతి, గానుగుల చిన్న, వెత్సా సుబ్బారావు, ఉప్పులూరి సత్తిబాబు, ఇళ్ల ఆంజనేయులు, కొండిశెట్టి వీరన్న, పిల్లి శ్రీనివాస్, దొంగ భాస్కరరావు, సలాది జయప్రకాష్, లాలం శ్రీను, ఆకుల సత్యనారాయణ, చిలువూరి సతీష్ రాజు, పలువురు రైతులు, నాయకులు పాల్గన్నారు.

## నెల్లిపాక లో పశువుల దాన పంపిణి .....



**ఎటపాక, పెన్ పవర్ ,జూలై 31:**ఎటపాక మండల పరిధిలో గల నెల్లిపాక గ్రామంలో లో పశువుల దాణా పంపిణి చేశారు. రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయ్ భాస్కర్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు , ఏలూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పశువుల రైతులకు పశువుల దానా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎడి వెంకటేశ్వరరావు ఏం ఏ హెచ్ వో మహేశ్వర్ రెడ్డి , ఏ హెచ్ ఏ రాజు దుర్గ ప్రసాద్ , ఈ కార్యక్రమంలో, రైతులు, టిడిపి కార్యకర్తలు అభిమా నులు, పాల్గొన్నారు.

## మొక్కజొన్న, వరి పొలాలు పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 31 :** మండలంలోని కాట్రావులపల్లి, గుర్రపాలెం గ్రామాలలో మొక్కజొన్న మరియు వరి పంటను జగ్గంపేట వ్యవసాయ అధికారి రెడ్ల శ్రీరామ్, ఏరువాక కేంద్రం వ్యవసాయ పరిశోధన స్థానం, పెద్దాపురం శాస్త్రవేత్తలు డాక్టర్ ఏ.సీతారామ శర్మ, డాక్టర్ ఎం.రామభద్రరాజు బుధవారం పరిశీలించడం జరిగింది. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగును గమనించడం జరిగింది. ఈ కత్తెర పురుగు నివారణకు ఎమామెక్టిన్ బెంజిఎట్ 80 గ్రాములు లేదా స్పైనిటరామ్ 100 మిల్లీలు ఎకరానికి పిచికారి చేసుకోవాలని శాస్త్రవేత్తలు సూచించారు. అలాగే వరి పంటలో ఆకు ముడత పురుగును గమనించడం జరిగింది. దీని నివారణకు ఎకరానికి 8 కేజీలు చొప్పున కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలను లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ పొడిమందును ఒక లీటర్ నీటికి రెండు మిల్లీలు చొప్పున లేదా క్లోరి ఫైర్ పాస్ 2 మిల్లీలు ఒక లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని సూచించారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 31 :**ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని సి.డబ్ల్యు.సి. గోడౌన్ అసిస్టెంట్ మేనేజర్ ప్రతాప్ కుమార్ విజ్ఞప్తి చేశారు. సి.డబ్ల్యు.సి. గోడౌన్స్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో నల్లజర్ల రోడ్డులోని సి.డబ్ల్యు.సి. గోడౌన్ ప్రహరీ గోడ పొడవునా మొక్కలు నాటే కార్యక్రమం బుధవారం చేపట్టారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అసిస్టెంట్ మేనేజర్ ప్రతాప్ కుమార్ వేప మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించి పెంచాలని సూచించారు.ఎ.ఐ.టి.యు.సి. రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ పట్టణంలో పురపాలక సంఘం చేపట్టిన రోడ్ల సుందరీకరణలో భాగంగా కమీషనర్ సూచన మేరకు సి.డబ్ల్యు.సి. గొడౌన్స్ వద్ద జట్టు కార్మికులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అన్నారు. ప్రహరీగోడ పొడవునా వేప గానుగ రకాల మొక్కలు నలభై వరకూ నాటడం జరుగుతుందని సోమసుందర్ తెలిపారు.
కార్యక్రమంలో గోడౌన్ సూపరింటెండెంట్ శివ సాయికుమార్ , ఎ.ఐ.టి.యు.సి. ఏరియా కమిటీ కార్యదర్శి , ఓసూరి వీర్రాజు , మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు , భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ , సి.డబ్ల్యు.సి. గోడౌన్స్ లేబర్ యూనియన్ నాయకులు గోకా నాగరాజు , తాడేపల్లి వెంకటేష్ , కటారి సుబ్బారావు , చిర్ల వెంకటరెడ్డి , గాది అంజిబాబు , ఆసరపల్లి రామకృష్ణ , ఘంటా సింహాచలం , జట్టు కార్మికులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల సమస్యలు పరిష్కరించాలి




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 31:**పెంటపాడు లో ని డిగ్రీ కళాశాల సమస్యలు పరిష్కరించాలని పిడిఎస్ఓ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన నిర్వహించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి ఎస్. మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో డిగ్రీ కళాశాలలు కనీస మౌలిక సదుపాయాలు కూడా లేక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఎన్నో ఏళ్లుగా రెగ్యులర్ అధ్యాపకుల నియామకం లేక ఔట్సోర్సింగ్, గెస్ట్, కాంట్రాక్టు లెక్చరర్ల తో కాలేజీలు నడుస్తు న్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులన్నిటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్పులను వెంటనే విడుదల చేయాలని కోరారు . ఎటువంటి మినహాయిం పులు నిబంధనలు లేకుండా విద్యార్థులందరికీ ఫీజు రిఎంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు వర్తింప చేయాలని కోరారు. ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల ఫీజుల దోపిడీని అరికట్టాలని, పెరిగిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని, డిగ్రీలో ప్రవేశపెట్టిన నాలుగు సంవత్సరాల డిగ్రీ పద్ధతిని మల్టీ ఎంట్రన్స్ మల్టీ ఎగ్జిట్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు అనుగుణంగా డిగ్రీ కళాశాల లు మండల కేంద్రాల్లో నిర్మించాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గోపి, గంగరాజు, క్రిస్టియన్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆగస్టు నెల ఒకటి రెండవతేదీలలో పెన్షన్లు పంపిణీ చేయాలి.

**– మండలంపజాపరిషత్ అభివృద్ధి అధికారి ఆర్.ఫణీంద్ర**

**వి.ఆర్.పురం పెన్.పవర్.జులై 31** ఆగస్టు నెల ఒకటి రెండవ తేదీలలోమండలంలోని గామాలలో నివసిస్తున్న పెన్షన్లు దారులకు పెన్షన్లు

పంపిణీ చేయాలని మండలంపజాపరిషత్ అభివృద్ధి అధికారి ఆర్.ఫణీంద్ర సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది.వారికి ఆదేశించారు.మండలపరిధిలోని పెన్షన్లు,మ్లుడువేల ఏడువందల ఇరవై నాలుగు ఉనాయి.వందశాంతం పెన్షన్లు అందించేలా తగు చర్యలు తీసుకోవటం జరిగిందని తెలిపారు.గోదావరి వరదలు కారణంగా సిగ్నల్ సమస్య ఉన్న గ్రామాలలో జిల్లా కలెక్టర్,తో సంప్రదించి,పెన్షన్లు అందరికి అందే విధంగా చూస్కామని ఒకంపకనలోమీడియాకు తెలిపారు.



# ప్రభుత్వ సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.

**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 31:** ప్రభుత్వ సహకారాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ అన్నారు. మండల పరిధిలోని ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, లింగంపర్తి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కార్యక్రమాలలో ఎమ్మెల్యే బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేయడంతో పాటు పాఠశాలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తుంది అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యనభ్యసించి మీరు చదువుకున్న స్కూలుకు, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి కీర్తి తెచ్చి పెట్టాలన్నారు. ఏ అంశాన్ని తేలికగా తీసుకోరాదని నిత్యం సదువుపై శ్రద్ధ పెట్టి ఏకాగ్రతతో చదివితే విద్యార్థులు ఉన్నత శిఖరాలని చేరుకోవచ్చు అన్నారు. తొలుత ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గల సరస్వతీ , డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నమస్కరించారు. అనంతరం వేదికపై ప్రభుత్వం అందజేసిన పుస్తకాలు, కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. అలాగే ఏలేశ్వరం, లింగంపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమాల్లో ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. అనంతరం తమ్మయ్య బాబు మాట్లాడుతూ లింగంపర్తి, ఏలేశ్వరం జూనియర్ కాలేజీలో తాను విద్యను అభ్యసించానన్నారు. విద్య పట్ల విద్యార్థులు ఏకాగ్రత కలిగి ఉండాలన్నారు. ఎవరికైనా విద్య అవసరమని, విద్యను మించిన ధనం మరొకటి లేదన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను ఉపయోగించుకొని విద్యార్థులు విద్యలో రాణించాలన్నారు. రానున్న రోజుల్లో విద్యలో రాణించి విద్యార్థులు దేశ భవిష్యత్తుకు బంగారు బాటలు వేలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్య ప్రభను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. లింగంపర్తి స్కూల్లో విద్యార్థులకు అందుతున్న వసతులపై సత్యప్రభ ఆరా తీశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి నాయకులు సూతి బూరయ్య, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, మూది నారాయణస్వామి, జ్యోతుల పెద్దబాబు, బొద్దిరెడ్డి గోపాలకృష్ణ, ఎండగుండి నాగబాబు, ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు, ఎంఈఓ లు బి అబ్బాయి, లక్ష్మి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అమలాపురం పట్టణంలో అన్న క్యాంటీన్ శంకుస్థాపన చేసిన అమలాపురం ఎమ్మెల్యే ఆనందం రావు





**అమలాపురం టౌన్, పెన్ పవర్, జూలై 31:**అమలాపురం పట్టణంలో అన్న క్యాంటీన్ శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందం రావు బిజెపి జనసేన టిడిపి ఈ రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజలకు అందే విధంగా భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వల్లే సాధ్యమని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావును బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు కార్మిక సెల్ స్టేట్ కన్వీనర్ ఆకుల వీరబాబు అమలాపురం అసెంబ్లీ కోకన్వీనర్ అడపా శ్రీను మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చిలకమర్రి కస్తూరి బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు శివాజీ జంపన బుచ్చిరాజు సుంకర సాయి బాచ్చు ప్రభాకర్ దేగల వెంకటరమణ కొండ రాంబాబు పేరా బత్తుల సుబ్బారావు కట్ట నారాయణమూర్తి కాళ్ళకూరి గోపి కృష్ణ , దొంగ భవాని అరిగిల తేజ వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య ట్రాక్టర్ ప్రారంభం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 31:**గ్రామంలోని దాతల సహకారంతో గ్రామాలను ఏ విధంగా అభివృద్ధి పరుచుకోవాలనేదానికి పెంటపాడు గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.. ఈ మేరకు బుధవారం దాతల సహకారంతో కొనుగోలు చేసిన పారిశుద్ధ్య ట్రాక్టర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాడేపల్లి సూర్య కళ, కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, కొవ్వూరి ప్రసాద్ రెడ్డి, ద్వారంపూడి వేణు రెడ్డి, దాసరి కృష్ణవేణి, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బొలిశెట్టి మాట్లాడుతూ అన్ని పనులు ప్రభుత్వమే చేయాలని లక్ష్యంగా కాకుండా దాతల సహకారంతో ట్రాక్టర్ ను కొనుగోలు చేసి పారిశు ద్ధ్యానికి ఉపయోగించడం అభినందనీయమని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామం పెంటపాడును ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి ట్రాక్టర్ ను ప్రారంభించారు.

# మిషన్ శక్తి పై అవగాహన



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 31 :** జగ్గంపేట వెలుగు కార్యాలయంలో బుధవారం సిడిపిఓ ఎం.పూర్ణిమ ఆధ్వర్యంలో మిషన్ శక్తి పై అవగాహన కల్పించారు. మహిళా సాధికారత కలిగిన సమాజాన్ని సృష్టించడమే మిషన్ శక్తి యొక్క విజన్ అన్నారు. మహిళ జీవితంలో అన్ని రంగాల్లో విజయం సాధించడానికి వారికి సమాన అవకాశాలు ఉన్నాయని మిషన్ శక్తి మహిళలకు అవసరమైన నైపుణ్యాలను, వనరులు సమకూర్చడం కొరకు మద్దతు అందించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణ, భద్రత మరియు సాధికారత ఈ మిషన్ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. కార్యక్రమంలో ఏఎంపీ సిహెచ్ జగదీశ్వరి, సీసీలు, వివో ఏలు, మండల సిబ్బంది, మెడికల్ డిపార్ట్మెంట్ ఎంహెచ్ఎల్ పి ఎం. ప్రసన్న, సూపర్వైజర్ సునీత, మహిళలు, బాలికలు పాల్గొన్నారు.

# సచివాలయంలో నాయకుల ఫొటోల ఆవిష్కరణ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 31:**20 వ వార్డు సచివాలయంలో దేశప్రధాని నరేంద్ర మోడీ , ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ,తాడేపల్లిగూడెం శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ చిత్ర పటాలను ఏర్పాటు చేశారు. బిజెపి నరసాపురం జిల్లా మీడియా కన్వీనర్ నరిశే సోమేశ్వరావు, జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ, రౌతు సోమరాజు, యవర్న శంకర్, టిడిపి నాయకులు ఉల్లింగల చిన్న తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com

## ఎటపాక మండల విద్యాశాఖ అధికారి పదవి విరమణ సందర్భంగా ఘన సన్మానం.



**ఎటపాక, పెన్ పవర్, జూలై 31:** మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి నీలి బాలరాజు పదవి విరమణ సందర్భంగా ఆట తరపున మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం నీలి బాలరాజు ని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ తరపున ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో జన్మించి తన ఉద్యోగ బాధ్యతలను 40 సంవత్సరాలు ఎలాంటి రిమార్క్ లేకుండా సర్వీసు పూర్తి చేసుకుని పదవి విరమణ పొందడం చాలా గర్వకారణం అన్నారు. ఆయన ఉద్యోగ ప్రయాణంలో ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు . వారిలో చాలామంది ఉన్నత పదవులు, ఉద్యోగాలలో కొనసాగుతున్నారని అన్నారు. తన ఉద్యోగ నియామకం సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా ప్రారంభించి స్కూల్ అసిస్టెంట్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా తదనంతరం మండల విద్యాశాఖ అధికారిగా అంచలంచెలుగా పదోన్నతులు పొంది , వివిధ మండలాలలో మండల విద్యాశాఖ అధికారిగా ఉత్తమ సేవలు అందించారు .అందుకుగాను జిల్లా స్థాయిలో అనేక ప్రశంస పత్రాలు పొంది ఉన్నారని కొనియాడారు. విద్యా శాఖలో ఎలాంటి ఒత్తిడి ఉన్న పరిపాలన పరంగా చక్కగా విధులు నిర్వర్తిస్తూ సౌమ్యుడు, వివాదరహితుడిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి - 2 సరియం రాజులు,ఆట మండల అధ్యక్షులు కాక రాజు, ప్రధాన కార్యదర్శి కాక శివశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు నూప అనిల్, జిల్లా కార్యదర్శులు పాయం ప్రసాద్, మానే ప్రవీణ్, కట్ట%శీ% వెంకటేశ్వర్లు, సోడే శ్రీను, పండ కిరణ్ కుమార్, అపక నాగేశ్వరరావు, కుర్సం రాకేష్, కుర్సం పొదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎటపాక మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి..........

● నక్క వెంకన్న.



**ఎటపాక, పెన్ పవర్, జూలై 31** :ఎటపాక మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలి అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నక్క వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి వరదలు వచ్చి లోతట్టు ప్రాంతాలు అన్ని జలసమాధి అయ్యాయి అని పేర్కొన్నారు. గతం లో వచ్చిన గోదావరి వరదలు ఇటీవల వచ్చిన గోదావరి వరదలను దృష్టి లో ఉంచుకొని ముంపునకు గురైన ప్రతి గ్రామాన్ని ఆర్ అండ్ అర్ లో చేర్చి నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ,పునరావాసం కల్పించాలి అని అన్నారు.గోదావరి వరదలు వల్లన లోతట్టు ప్రాంత ప్రజలు తీవ్రంగా నష్టపోయారు అని ,ప్రభుత్వం ఎన్ని సహాయ సహకారాలు అందించిన ముంపు ప్రాంత ప్రజలు వరదలు వల్లన ప్రతి ఏటా పడుతున్న కష్టాలు మాత్రం తీర్చ లేనివి అలాగే వారి బాధలు వర్ణనాతీతం అని అన్నారు. వరద బాధితుల కన్నీటి కష్టాలను ప్రభుత్వం చిత్త శుద్ధి తో వారి సమస్యలను పరిష్కరించే దిశగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఎస్ ఆర్ దాట్ల వర్ధంతి సందర్భంగా మెడికల్ క్యాంపు



**పోడూరు, పెన్ పవర్,జూలై-31:**పెనుమంట్ర మండలం బ్రాహ్మణ చెరువు, చింతపల్లి స్మారక బస్టాండ్ వద్ద ఎస్ ఆర్ దాట్ల 45 వర్ధంతి సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంప్ బుధవారం నిర్వహించినట్లు సిపిఎం మండల కార్యదర్శి సుబ్బరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఉచితంగా మందులు వివిధ రకాల వ్యాధులకు ఉపయోగపడే విధంగా, హైదరాబాద్ బయలాజికల్, ఈ లిమిటెడ్ వారి సహకారంతో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్టుగానే, ఈ సంవత్సరం, విజయ్ కుమార్ దాట్ల జ్ఞాపకార్థం వారి కుమార్తె మహిమ దాట్ల, సహకారంతో మందులు పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఎస్ ఆర్ దాట్ల అల్లుడు సిహెచ్ రాఘవ రాజు, కృషి ఫలితంగా మందులు ఇస్తున్నట్టుగా తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి బి బలరాం మాట్లాడుతూ బ్రాహ్మణ చెరువు, చక్రధర్ హెల్త్ కేర్, డాక్టర్ ఎస్ కె ఎస్ ఎస్ సతీష్ రెడ్డి పర్యవేక్షణలో ప్రజలకు లక్షల రూపాయలు ఖరీదు చేసే మందులు పంపిణీ చేయడం అభినందించే విషయమని అన్నారు. పేద ప్రజలకు ప్రతి సంవత్సరం బయలాజికల్ వారు సహకారంతో ఇస్తున్న మందులు చాలా ఉపయోగకరంగా ఉన్నాయని బలరామ్ అ న్నారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదగా రోగులకు మందులు అందజేశారు, తొలిత, బైలాజికల్ లిమిటెడ్ వ్యవస్థాపకులు విజయకుమార్ దాట్ల చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఆకుల హరే రామ్ పర్యవేక్షణలో చింతపల్లి లక్ష్మి కుమారి, చింతపల్లి అప్పారావు, చదలవాడ లక్ష్మణరావు, కుడిపూడి శ్రీరామచంద్రమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన ఎమ్మెల్యే ముప్పిడి



**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 31:**ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా బుధవారం తాళ్లపూడి మండలం గజ్జరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, అన్నదేవరపేట శ్రీ అల్లూరి సూరన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొబ్బరి మొక్కలు నాటిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు. ఎమ్మెల్యే వెంట టీడీపీ యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య ఉన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలల్లోని ప్లే గ్రౌండ్స్ లో పిచ్చి మొక్కలు, గడ్డి వంటివి ఉండకుండా చూసుకోవాలని, టాయిలెట్లు ఎల్లప్పుడూ శుభ్రం చేయించాలని పేర్కొన్నారు. అలాగే పాఠశాలల్లో తరగతి గదుల కొరత లేకుండా చూస్తామని తెలిపారు. తల్లికి వందనం పథకం త్వరలోనే అమలవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, ఎంపిడిఓ రమణ, ఏపీఓ రమాదేవి, గజ్జరం, అన్నదేవరపేట పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాడి పరిశ్రమ రక్షణకు అధిక ప్రాధాన్యత.





### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

**ఆలమూరు, పెన్ పవర్, జూలై 31:**ఏపీలో పాడి పరిశ్రమను కాపాడుకుంటూ గత వైభవాన్ని తీసుకుచ్చేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ఆలమూరు మండలం మూలస్థాన అగ్రహారం పశు వైద్యశాల వద్ద తోకలంకకు చెందిన పాడి రైతులకు రెండు టన్నుల పశువుల దాణా, సీజనల్ వ్యాధులు సోకకుండా ఉండేకు మందులను పశు సంవర్ధక శాఖ జెడి కే.వెంకటేశ్వరరావుతో కలిసి బుధవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ లంక ప్రాంతాలను ఇటీవల గోదావరికి వచ్చిన వరదలకు పశువుల మేత పాడైందన్నారు. సమస్యను రైతులు స్థానిక నాయకులు ద్వారా తన వద్దకు తీసుకురావడంతో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులతో చర్చించి తోకలంక రైతులకు పశువులు దానాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే కొత్తపేట నియోజకవర్గంలో వరద ప్రభావిత ప్రాంతాల పశు పోషక రైతులకు పశువుల దాణాను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం వెటర్నరీ ఏడి ఎస్.ఉమామహేశ్వర రెడ్డి, పశు వైద్యులు ఎం.సోమేశ్వరరావు, వి.వరలక్ష్మి, సర్పంచ్ లంక వరప్రసాద్, సలాది జయప్రకాష్ నారాయణ, గానుగుల చిన్న, సూరపురెడ్డి సత్య, తోరాటి అర్జున రావు, తోట మూలస్వామి, దొంగ భాస్కరరావు, ఆకుల సత్యనారాయణ, పలువురురైతులు, నాయకులు పాల్గొన్నారు.

## పెద్దాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పై దాడికి యత్నం





### పోలీసులు అదుపులో యువకుడు

### ఖండించిన వైఎస్ఆర్సీపీ కోఆర్డినేటర్ దవులూరి దొరబాబు

**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 31:** పెద్దాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారుపై బుధవారం తానారి సోమరాజు అనే ఓయవకుడు దాడికి యత్నించాడు. వివరాల్లోకి వెళితే పట్టణ పరిధిలోని స్థానిక వరహాలయ్యపేటలో నివసిస్తున్న చైర్ పర్సన్ మంగతాయారు బుధవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ముగించుకుని ఇంటికి వెళ్లారు. చైర్ పర్సన్ ఇంట్లో ఎవరూ లేరని తెలుసుకున్న సోమరాజు మద్యం సేవించి ఆమె ఇంటి వెళ్లి ఆమెను నానా దుర్భాషలాడుతూ హంగామా సృష్టించాడు. దీంతో ఆమె పెద్దగా కేకలు వేయడంతో సమీపంలో ఉన్నవారు వచ్చి యువకుడిని నిలువరించే ప్రయత్నం చేశారు. విషయం తెలిసిన వెంటనే పెద్దాపురం ఎస్ఐ వెలుగుల సురేష్ తన సిబ్బందితో హుటాహుటిన అక్కడికి చేరుకుని ఆ యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే వైఎస్ఆర్సీపీ పెద్దాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ దవులూరి దొరబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, కౌన్సిలర్లు అక్కడకు చేరుకుని ఆమెకు అండగా నిలిచారు.

## ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు



● ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప

**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 31:** నీటి వసతులున్న వ్యవసాయ క్షేత్రాల్లో ఆయిల్ పామ్ తోటలు సాగు చేస్తే రైతులు ఎక్కువ లాభాలు పొందవచ్చని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. ఉద్యానవన శాఖ, పతంజలి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో మండల పరిధిలోని రాయభూపాలపట్నం గ్రామంలోని బుధవారం ఆయిల్ పామ్ తోటల విస్తరణ మహెూత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చినరాజప్ప ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుతో అధిక దిగుబడితో పాటు రెట్టింపు ఆదాయం వస్తుందని, ఆయిల్ పామ్ పంట ప్రకృతి వైపరీత్యాలను సైతం తట్టుకుంటుందని తెలిపారు. చీడపీడల బెడద తక్కువగా ఉంటుందని, ఎకరానికి 8 నుంచి 12 టన్నుల వరకు దిగుబడి వస్తుందని, సుమారు రూ.లక్ష వరకు ఆదాయం వస్తుందన్నారు. పామాయిల్ పంటలో మూడు సంవత్సరాల పాటు ఇతర అంతర పంటలను సాగు చేసుకోవచ్చని తెలిపారు. మూడున్నర ఏళ్లకు పంట ప్రారంభమవుతుందని, 30 ఏళ్ల వరకు దిగుబడి ఇస్తుందని వివరించారు. నీటివసతి ఉన్న ప్రతీ రైతు పంటను సాగు చేసుకోవచ్చని తెలిపారు. రైతులు పామాయిల్ సాగు చేసే దిశగా ప్రభుత్వం పోత్సహిస్తున్నదని, రైతులకు పెట్టుబడి ప్రోత్సాహం కింద సబ్సిడీ అందజేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఐఓ జి.వి.వి. వరప్రసాద్, డిహెచ్ఓ ఎన్. మల్లిఖార్జునరావు, హెచ్ఆర్ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ జానకి, ఉద్యానవన శాఖాధికారిణి నూనె సుజాత, మండల వ్యవసాయాధికారి కొమ్మోజు సంజయ్ కుమార్, ఏఇఓ ఎన్. ప్రసాద్, మాజీ ఏఎంసి చైర్మన్ పాలకుర్తి శ్రీనుబాబు, పతంజలి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డిజిఎం రవీంద్ర, మన్యం ప్రసన్నకుమార్, పెనుమర్తి దొరబాబు, సానిపిన సురేష్, కల్లూరి శ్రీనివాస్, నల్లల శ్రీను, కందుల విశ్వేశ్వర రావు తోటకూర శ్రీనివాస్, సింగన అరవింద కుమార్, అధిక సంఖ్యలో రైతులు తదితరులు హాజరయ్యారు.



## రెండవ నెల ఫెన్షన్ పండుగ జరుపుకోవాలి

**కుక్కునూరు,పెన్ పవర్,జులై 31:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రెండవ నెల ఫెన్షన్ పండుగ కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించటానికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఆగస్ట్ మొదటి తారీకు ఫెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితో కలిసి ఫెన్షన్ పంపిణీ లో పాల్గొని పంపిణీ కార్యక్రమం విజయవంతం చెయ్యాలని కూటమి నాయకులకు,కార్యకర్తలకు పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. నాలుగు వేలు ఇంచ్చే ఫెన్షన్ ప్రతీ లబ్దిదారునికి అర్థమయ్యే విధంగా వివరించి చెప్పాలని,అలాగే ఒకే సారి నాలుగు వేలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వం వల్లనే సాధ్యం అయిందని వివరించి చెప్పాలని నాయకులకు విజ్ఞప్తి చేశారు.అలాగే గురువారం ఉదయం ఎమ్మెల్యేగా నేను బుట్టాయిగూడెం మండలం లో ఫెన్షన్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొనటం జరుగుతుందని పేర్కొన్నారు.

## వైకాపా పాలకులు నిర్లక్ష్యంతో మురుగు కాలువలు అధ్వాన్నం : ఎమ్మెల్యే పితాని





**పెనుమంట్ర, పెన్ పవర్,జూలై-31:**వైకాపా పాలకులు నిర్లక్ష్యం కారణంగానే మురుగు కాలువలు అధ్వాన్నంగా తయారయ్యాయని మాజీమంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మండిపడ్డారు. బుధవారం ఆచంట మండలం ఆచంట వేమవరం, పెనుమంచిలి గ్రామాల్లో ముంపి బారిన పడిన పొలాలను పరిశీలించారు.

నక్కల కాలువ ఉధృతికి ముంపు గురైన ప్రాంతాలను ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పరిశీలించి రైతులకు ధైర్యాన్ని నింపారు. అధిక వర్షాలు వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణం ఆదుకునే ఉద్దేశంతో మంత్రుల బృందం జిల్లాలోని ముంపు ప్రాంతాలను సందర్శించిందని చెప్పారు. మళ్లీ నారు ముళ్ళు పోసేందుకు 125 రోజుల స్వల్పకాలిక రకాలైన వరి వంగడాలను రైతులకు అందించేందుకు సిద్ధం చేస్తున్నారని అన్నారు. ఎం టి యు 11 53 ఎం టి యు 11 56 పి ఆర్ 126 వంటి రకాలు అనువైన రకాలుగా వ్యవసాయ అధికారులు సూచనల మేరకు రైతులకు విత్తనాల అందించేందుకు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా దాల్వా పంటకు రైతులకు బకాయి రూ.660 కోట్ల రూపాయలు మరో పది రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేస్తామని చెప్పారు. ఆచంట నియోజకవర్గంలోని నక్కల డ్రైన్ గొంతేరు మురుగు కాలవలు గత ఐదేళ్ల వైసిపి పాలనలో తూడు చెత్తాచెదారం తొలగించక పోవడంతో ముంపు ఏర్పడిందని అన్నారు. డిసెంబర్ నెలలో కాలువలు మురుగు కాలువలు ఆధునీకరణ పనులు చేపడతామని చెప్పారు నక్కల మురుగు కాలువ శివారు ప్రాంతమైన లక్ష్యం పాలెం లో పురాతనమైన లాగులు శిథిలావస్థకు చేరాయని దీంతో ముంపు సమస్య ఏర్పడుతుందని గుర్తించామని అవసరమైతే ముంపు సమస్య తొలగించేందుకు ఆరు బోర్ల ద్వారా లిఫ్టును ఏర్పాటు చేసి శాశ్వతం ముంపు సమస్య పరిష్కరిస్తామని పితాని సత్యనారాయణ చెప్పారు. రైతులకు నష్టపరిహారం అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని అంచిన వేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ దిగుమర్తి సూర్య కుమారి,కూటమి నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది: ఎమ్మెల్యే పితాని

- వైసిపి ఐదేళ్ల పాలనలో పూడికతీత చేపట్టనందుకే ఈ ముంపు



**పోడూరు, పెన్ పవర్, జూలై- 31:**భారీ వర్షాలకు వరద కారణంగా ముంపునకు గురై నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. ఆచంట నియోజకవర్గం లోని పోడూరు మండలం మిని మించిలిపాడు, తూర్పు పాలెం గ్రామాలలో బుధవారం జడ్పిటిసి మాజీ సభ్యుడు బి నాగేశ్వరరావు పర్యవేక్షణలో ముంపుకు గురైన పంట పొలాలను ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పరిశీలించారు. రైతుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం, పాలకుల నిర్లక్ష్యం కారణంగానే మురుగు కాలువలు అధ్వానంగా మారాయి అన్నారు.

అధిక వర్షాలు వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణం ఆదుకునే ఉద్దేశంతోనే మంత్రుల బృందం జిల్లాలో పర్యటించారన్నారు. రైతులెవరు అధైర్య పడనవసరం లేదని ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. మళ్లీ నారు మళ్ళు పోసేందుకు 125 రోజుల స్వల్పకాలిక రకాలైన వరి వంగడాలను రైతులకు అందించేందుకు సిద్ధం చేస్తున్నారని అన్నారు ఎం టి యు 11 53 ఎం టి యు 11 56 పి ఆర్ 126 వంటి రకాలు అనువైన రకాలుగా వ్యవసాయ అధికారులు సూచనల మేరకు రైతులకు విత్తనాల అందించేందుకు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

**రూ.660 కోట్ల ధాన్యం బకాయలను చెల్లించనున్నాం..**

ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా దాల్వా పంటకు రైతులకు బకాయి 660 కోట్ల రూపాయలు మరో పది రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేస్తామని ఎమ్మెల్యే పితాని స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి చేసిన తప్పులకు రైతులు నష్టపోతున్నారన్నారు. రైతులను దోపిడీ, దగా, మోసం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుంది అన్నారు. ఆచంట నియోజకవర్గంలోని నక్కల డ్రైన్ గొంతేరు మురుగు కాలవలు గత ఐదేళ్ల వైసిపి పాలనలో తూడు చెత్తాచెదారం తొలగించక పోవడంతో ముంపు ఏర్పడిందని అన్నారు. డిసెంబర్ నెలలో కాలువలు మురుగు కాలువలు ఆధునీకరణ పనులు చేపడతామని చెప్పారు నక్కల మురుగు కాలువ శివారు ప్రాంతమైన లక్ష్యం పాలెం లో పురాతనమైన లాగులు శిథిలావస్థకు చేరాయని దీంతో ముంపు సమస్య ఏర్పడుతుందని గుర్తించామని అవసరమైతే ముంపు సమస్య తొలగించేందుకు ఆరు బోర్ల ద్వారా లిఫ్టును ఏర్పాటు చేసి శాశ్వతం ముంపు సమస్య పరిష్కరిస్తామని పితాని సత్యనారాయణ చెప్పారు. రైతులకు నష్టపరిహారం అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని అంచిన వేయాలని ఆదేశించారు. పోడూరు మండలం మినిమించిలిపాడు వద్ద శిథిలావస్థకు చేరిన వంతెన ప్రాంతంలో వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డ్రైనేజీ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పిటిసి మాజీ సభ్యుడు బి నాగేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ రుద్రరాజు రమేష్ రాజు, పార్టీ జిల్లా నాయకులు రుద్రరాజు రవిరాజు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు అరిగెల సత్తిరాజు, తూర్పు పాలెం తెదేపా గ్రామ అధ్యక్షుడు గెద్దాడ నరసింహమూర్తి, పార్టీ కార్యదర్శి కదలి, శ్రీనివాసరావు నాయకులు కారెం సంపత్ రావు, మూడే రామారావు, మూడే బుల్లి రాజు, కొంబత్తుల రత్నరాజు, దిగమర్తి శ్రీనివాస్, తామరాడ శివన్నారాయణ, బూసి రత్నరాజు, జిత్తుగ సూర్యనారాయణ, టి భీమేశ్వరరావు, బాలం శ్రీను, బీ పుల్లయ్య, అరిగెల కిషోర్, తాసిల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీవో సుహాసిని, ఏడిఏ పార్వతి, వి ఏ ఏ ప్రభాకర్ రావు, ఏ ఈ ఓ ప్రియాంక, ఆర్ ఐ రాంబాబు, ఇరిగేషన్ ఏఈ జయశంకర్, తదితరులు పాల్గొన్నారు

# బస్సు సర్వీసు పొడిగింపు కోసం వినతి



**గంగవరం ,పెన్ పవర్, జూలై 31 :** మండలంలోని గ్రామస్తులు సుదూర ప్రాంతాలైన వైజాగ్, కాకినాడ, అన్నవరం, జగ్గం పేట వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని, జగ్గంపేట-నెల్లిపూడి బస్సు సర్వీసును గంగవరం వరకు నడపాలని ఆర్టీసీ అధికా రులను కోరినట్టు గంగవరం మండల జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కుంజం సిద్ధు, నాయకులు వెంక టరాయుడు, కంగల శివ తెలిపారు. ఈ మేరకు వారు గోకవరం ఆర్టీసీ డిపో అధికారికి వినతిపత్రాన్ని అందించినట్టు చెప్పారు. త్వరలోనే ఈ విషయంపై చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ అధి కారులు హామీ ఇచ్చారని సిద్దూ తెలిపారు.

# పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం

**కాజులూరు,పెన్‌పవర్,ఆగస్టు1:**మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఎలక్ట్రికల్ ఏఈ సూర్యనారాయణ బుధవారం మీడియాకు తెలిపారు.33/11 కే వీ కాజులూరు సబ్ స్టేషన్ లోని, 11 కే వి ఇండస్ట్రీయల్ ఫీడర్ పరిధిలో పలు గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. కాజులూరు, పల్లిపాలెం, తిప్పరాజుపాలెం, ఐతపూడి, గ్రామాలలోని ఇండస్ట్రియల్, ఆక్వా ఏరియాలకు లైన్ల మరామత్తులు, సబ్‌స్టేషన్ మరామత్తుల నిమిత్తం సరఫరా ఉండదన్నారు.కావున విద్యుత్ వినియోగదారులు గమనించి అధికారులకు సహకరించాలని కోరారు.

# పింఛన్ల పంపిణీలో పార్టీ నాయకులు తప్పనిసరి

**-మంత్రి సుభాష్ పిలుపు**



**కాజులూరు,పెన్‌పవర్, ఆగస్టు1:**నియోజకవర్గంలో గురువారం నిర్వహించనున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితోపాటు కూటమి నాయకులు,కార్యకర్తలు తప్పని సరిగా పాల్గొనాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు.ఆయా సచివాలయం పరిధిలోని పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి పెన్షన్‌లు సక్రమంగా అందజేయాలని మంత్రి సూచించారు.గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ ఉదయం నుంచి సాయంత్రం వరకు పింఛన్ దారులకు పెన్షన్ అందించాల్సిన బాధ్యత పార్టీ నేతలు,ఇన్ చార్జిలు, కార్యకర్తలపై ఉందని గుర్తుచేశారు.పింఛన్ అందజేసిన తర్వాత లబ్దిదారుని ఫోటో సోషల్ మీడియాలో పోస్టుచేయాలని స్పష్టం చేశారు.

# బియ్యం, కంది పప్పు, మంచి నూనె పంపిణి కార్యక్రమం



**చింతూరు, పెన్ పవర్, జులై 31:**చిడుమురు పంచాయతీ లో గత రెండు వారాలగా కురిసిన వర్షానికి ముంపుకు గురైన గ్రామాలకు చిడుమురు, పాలగూడెం, నరసింహపురం గ్రామాలకు బియ్యం, 25 కేజీల కంది పప్పు, మంచి నూనె కేజీ, చిడుమురు స్థానిక సర్పంచ్ కాకా అరుణ కుమారి చేతులు మీదుగా పంపిణి చేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో చింతూరు టీడీపీ మండల అధ్యక్షులు ఇల్లా చిన్న రెడ్డి వైసీపీ నాయకులు కాక సీతారామయ్య, ముచ్చిక బాలకృష్ణ, కమల జయరాజు, కార్యాకర్తలు ముచ్చిక ప్రసాద్, రాజు, సోయం హరి, మల్లయ్య, రాజయ్య, కిరణ్, సాయి, గాంధీ, ఊరు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ఆయాం లో పడకేసిన 100 పడకల ఆసుపత్రి.





- ఆధునికీకరణ పేరుతో 41 పడకేసాయన ఎమ్మెల్యే ఆనందరావు ఎద్దేవా.
- అత్యాధునిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తామని హామీ.

అమలాపురం టౌన్,పెన్ పవర్, జూలై 31:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా అమలాపురం ఏరియా ఆసుపత్రిలో అమలాపురం నియోజవర్గ ఎమ్మెల్యే ఆనందరావు రివ్యూ నిర్వహించారు, ఈ రివ్యూ లో గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి వాస్తవాలు వెలుగు చూశాయి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు ఆసుపత్రి రోగులను పరామర్శించి ఆస్పత్రి యొక్క పనితీరును అడిగి తెలుసుకున్నారు,అదేవిధంగా ఆసుపత్రిలో ఉన్న ఆపరేషన్ పరికరాలు ల్యాబ్ లను పరిశీలించి వైద్య సిబ్బంది తో ఆసుపత్రి పని తీరుపై రివ్యూ మీటింగ్ నిర్వహించిన రోగులకు ఎటువంటి ఇబ్బందులూ తలేత్తకుండా ప్రతి పేదవాడు వైద్యం చేయించుకునే విధంగా సరైన సదుపాయాలతో చూడాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మీడియాతో మాట్లాడుతూ ఆనాడు దివంగత మాజీ మంత్రి డాక్టర్ మెట్ల సత్యనారాయణ కోనసీమ లో ఎక్కడా లేని విధంగా 100 పడకల ఆసుపత్రి నిర్మించడం జరిగిందని అటువంటి ఆస్పత్రిని నేడు నాడు నేడు పేరుతో ఆసుపత్రి ఆధునీకరణ చేస్తామని అక్కడ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇక్కడ మాజీ మంత్రి కలిసి 41 పడకలు పడకేసారని ఎద్దేవా చేశారు, అదేవిధంగా చూస్తే ఎక్కడ వేసిన గొంగళి అచ్చన్నంగా తయారయిందని , కాంట్రాక్టర్ వర్క్ ను మధ్యలో వదిలేసి వెళ్ళిపోవడం జరిగిందని ఆ కాంట్రాక్టర్ ఎక్కడ ఉన్నావ్ తీసుకువచ్చి ఆసుపత్రి ఆధునికీకరణ తో మరియు కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా వైద్య సిబ్బందితో నిత్యం ప్రజలకు సేవలు అందించే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి దుర్గారావు దొర ఏరియా ఆసుపత్రి సూపరడెంట్ శంకర్రావు, గైనకాలజిస్ట్ శ్రావణి, తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, తెలుగుదేశం మహిళా నాయకురాలు పెచ్చేట్టి విజయలక్ష్మి,జనసేన పార్టీ రాష్ట్ర డాక్టర్ సెల్ సెక్రెటరీ కొప్పుల నాగ మానస,నాయకులు మాజీ కౌన్సిలర్ దేవరపల్లి శాంతి కుమార్,బొంతు బాలరాజు మరియు తదితరులు బత్తుల సాయి పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే వేగుళ్ళ ను సన్మానించిన దేవాంగులు.



**మండపేట.పెన్ పవర్.జూలై 31 :**నాల్గవ సారి ఎమ్మెల్యే గా గెలుపొందిన సంధర్భంగా శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు గార్కి మండపేట పట్టణం మరియు పార్వతీనగరం దేవాంగ సోదరులు, శ్రీ అన్నపూర్ణమ్మ గుడి కమీటీ సభ్యులు మరియు 6వ వార్డు టీడీపీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘన సన్మానం ఏర్పాటుచేశారు. బురుగుంట చెరువుగట్టు వద్ద వేంచేసియున్న శ్రీ అన్నపూర్ణమ్మ గుడి వద్ద ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో మంగళవారం శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు గారు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా దేవాంగులు ఎమ్మెల్యే గార్ని దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

# అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి: డిఎం అండ్ హెచ్ఓ



**పోడూరు, పెన్ పవర్,- జులై 31:**విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాలకు అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డి ఎం అండ్ హెచ్ ఓ డి మహేశ్వర రావు ప్రజలకు అధికారులకు సూచించారు.

బుధవారం ఆయన నరసాపురం అర్బన్ హెల్త్ సెంటర్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలు భాగంగా పట్టణంలో ఎన్టీఆర్ కాలనీ, మునిసిఫ్ స్ట్రీట్ ,అర్బన్ సెంటర్లు పరిశీలించారు. హెల్త్ నేషనల్ ప్రోగ్రామ్స్ అధికారిని పలు ప్రశ్నలు అడిగారు సిబ్బంది విధులలో ఎటువంటి నిర్లక్ష్యం వహించ కుండా సక్రమంగా నిర్వహించాలని కోరారు. వరద ముంపు ప్రాంతమైన పొన్న పల్లి లో ఏర్పాటు చేసిన ప్రథమ వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు . భారీ వర్షాలు వరదలు కారణంగా ప్రజలకు ఎటువంటి అంటువ్యాధులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని వైద్యాధికారి డాక్టర్ డి. మహేశ్వరరావు సిబ్బందికి ఆదేశించారు. ఆయన వెంట నరసాపురం డివిజన్. ఉప వైద్యాధికారి డాక్టర్ వాకపల్లి .ప్రసాద్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గంగవరం పీహెచ్సీకి జాతీయస్థాయి గుర్తింపు






**గంగవరం, పెన్ పవర్, జూలై 31:**గంగవరం ప్రాథమిక ఆరోగ్య యంత్రముకు జాతీయస్థాయి నేషనల్ క్వాలిటీ అసూరెన్స్ స్టాండర్డ్స్ గుర్తింపు పొందడం జరిగిందని పీహెచ్సీ వైద్యాధికారిని డాక్టర్ భావన తెలిపారు. ఈనెల 19 20 తేదీల్లో ఎన్ క్యూ ఏ ఎస్ వైద్యుల బృందం కేరళకు చెందిన డాక్టర్ అగస్టన్ జోసెఫ్, కర్ణాటక కు చెందిన డాక్టర్ శ్రీరామ సీజే, డాక్టర్ రాకేష్ ,డాక్టర్ లలిత లతో కూడిన బృందం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఓపి రిజిస్ట్రేషన్, ఐపి రూమ్స్ ,ఇంజక్షన్, డ్రెస్సింగ్ రూమ్, ల్యాబ్, ప్రసూతి గది తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలన జరిపి, నిబంధనలకు అనుగుణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లుగా గుర్తించడం జరిగిందన్నారు. గంగవరం ప్రాథమిక ఆరోగ్యంద్రానికి జాతీయ స్థాయి గుర్తింపు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



# మంత్రి లోకేష్ ఓఎస్డిగా ఆకుల వెంకటరమణ.



**చింతూరు, పెన్ పవర్, జులై 31:**రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ కు ఓ ఎస్ డి గా మార్కాపురం పట్టణానికి చెందిన ఆకుల వెంకటరమణ నియమితులయ్యారు. ఈయన గతంలో ఈస్ట్ గోదావరి జిల్లాలో చింతూరు ప్రాంతంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ గా పనిచేసారు. ఆ సమయంలో అక్కడ గిరిజనుల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు ఎంతో కృషి చేశారు. అనంతరం కడప జిల్లా బద్వేల్ రెవెన్యూ డివిజన్ కు ఆర్డీవో గా సమర్ధవంతంగా పనిచేసి అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ ఆస్తులను కాపాడి ప్రజల ప్రశంసలు పొందారు.

ఆకుల వెంకటరమణ ఉమ్మడి రాష్ట్రంలో నాడు జరిగిన గ్రూప్ 1 పోటి పరీక్షలలో ప్రథమ స్థానం సాధించి యువతి, యువకులకు మార్గదర్శకంగా నిలిచారు.

అంతేగాక ఈయన వారి తల్లిదండ్రులైన ఆకుల శ్రీరాములు లక్ష్మీ నరసమ్మ మోమెరియల్ ట్రస్ట్ పేరు మీద మార్కాపురం పట్టణంలో గ్రంథాలయాన్ని సొంతంగా స్థాపించి తద్వారా పోటీ పరీక్షలకు హాజరయ్యే యువతీ, యువకులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ ను అందజేసి వారి అభిమానాన్ని పొందుతున్నారు.

మంత్రి లోకేష్ ఓఎస్డిగా ఆకుల వెంకటరమణ నియమితులు కావడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రైతుల వినూత్న యాజమాన్య పద్ధతులతోనే మరింత పంట దిగుబడులు!

ఎ.డి.ఏ. నాగపద్మిని

**పలమనేరు జూలై 31,(పెన్ పవర్):**రైతుల వినూత్న యాజమాన్య పద్ధతులతోనే పంట దిగుబడులు మెండుగా పొందవచ్చునని జిల్లా వనరుల కేంద్రం ఏ.డి.ఎ.నాగపద్మిని అన్నారు. బుధవారం గంగవరం మండలంలోని పత్తికొండ రైతు సేవాకేంద్రం నందు రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ.. వేరుశెనగ పూతదశ సమయంలో ఎకరాకు 200కేజీల జిప్సం వేయడంతో వేరుశెనగ కాయల నాణ్యత పెరిగి దిగుబడి బాగా వస్తుందన్నారు.రైతులు వేసే ప్రతి పంటకు విత్తనశుద్ధి చేయాలని,పంటల చుట్టూ కంచె పంటలుగా జొన్న లేదా సజ్జలు వేసుకొంటే చీడపీడల నుండీ కాపాడుకోవచ్చన్నారు.భూసార పరీక్షలు నిర్వహించిన అందుకు తగ్గట్టుగా ఎరువుల వాడకాన్ని చేసుకోవాలని ఆమె అవగాహన కల్పించారు.ఇందులో మండల వ్యవసాయశాఖ అధికారిణి హేమలత,వి.ఎ.ఎ.మనీషా తదితరులు పాల్గొన్నారు.

# అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి: డిఎం అండ్ హెచ్ఓ



**పోడూరు, పెన్ పవర్,- జులై 31:**విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాలకు అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డి ఎం అండ్ హెచ్ ఓ డి మహేశ్వర రావు ప్రజలకు అధికారులకు సూచించారు.

బుధవారం ఆయన నరసాపురం అర్బన్ హెల్త్ సెంటర్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలు భాగంగా పట్టణంలో ఎన్టీఆర్ కాలనీ, మునిసిఫ్ స్ట్రీట్ ,అర్బన్ సెంటర్లు పరిశీలించారు. హెల్త్ నేషనల్ ప్రోగ్రామ్స్ అధికారిని పలు ప్రశ్నలు అడిగారు సిబ్బంది విధులలో ఎటువంటి నిర్లక్ష్యం వహించ కుండా సక్రమంగా నిర్వహించాలని కోరారు. వరద ముంపు ప్రాంతమైన పొన్న పల్లి లో ఏర్పాటు చేసిన ప్రథమ వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు . భారీ వర్షాలు వరదలు కారణంగా ప్రజలకు ఎటువంటి అంటువ్యాధులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని వైద్యాధికారి డాక్టర్ డి. మహేశ్వరరావు సిబ్బందికి ఆదేశించారు. ఆయన వెంట నరసాపురం డివిజన్. ఉప వైద్యాధికారి డాక్టర్ వాకపల్లి .ప్రసాద్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.